THE ANDHRA PATRIKA, MADRAS

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చు రూ 0-7-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

ఉత్తమశైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0 లు. ప్యాకింగ్‌పోస్టేజి రూ 1-4-0.
ఆంధ్రగ్రంథమాల
పోస్టుబాక్సు 212, మదరాసు 1.

Regd No M, 1118 సంపుటం 38. సంచిక 18 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO శుక్రవారం 20-4-1951 వెల 1 అణా.

కొరియాసమస్యపై రాజీకి అవకాశం

మెకార్థర్ బర్తరఫ్ వల్ల చైనా వైఖరిలో అనుకూలమైన మార్పు

ఉ. కొరియా సూచనలపై ఆసియా రాజ్యాల పరిశీలన

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 18 కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించటానికి ప్రయత్నిస్తున్న ఆసియా ఆఫ్రో దేశాల ప్రతినిధులకు, ప్రతిష్టంభన పరిష్కారానికి అవకాశం ఉన్నట్లు సూచిస్తున్న మొట్టమొదటి సూచన అందినదని నేడొక అరబ్‌వర్గం వెల్లడించినది

అమెరికాప్రభుత్వం రాజీకి సిద్ధంగా ఉన్నట్లు మెకార్థర్ బర్తరఫ్ నివట్టి కనిపిస్తున్నదని పెకింగ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది

పెకింగ్‌లోని భారత రాయబారి ద్వారా ఈ వర్తమానం తెలిసినదని భారత ప్రతినిధి నేడు జరిగిన ఆసియా, అరబ్ ప్రతినిధుల సమావేశంలో వెల్లడించినట్లు పై అరబ్ వర్గం చెపుతున్నది అందువల్ల ఆసియా, అరబ్ ప్రతినిధులు తక్షణం రెండు పనులను చేయటానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది (1) ఇటీవల ఉత్తర కొరియా విశ్వరాజ్య సమితికి పంపిన సందేశాన్ని గురించి పెకింగ్ ప్రభుత్వాన్ని మరికొన్ని వివరాలు అడగటం

(2) ఆ సందేశంమీద అమెరికన్, బ్రిటిష్, సోవియట్ అభిప్రాయాలను ఒక సబ్ కమిటి ద్వారా తెలుసుకొనటం

12 ఆసియా, అరబ్ దేశాల ప్రతినిధులు నేటి సమావేశంలో ఉత్తర కొరియా సమితికి పంపిన సందేశాన్నే చర్చించారు కొరియా యుద్ధంలో పాల్గొంటున్న ఫిలిప్పీన్స్ ఈ సమావేశంలో పాల్గొనలేదు

అయితే భారత ప్రతినిధి ఈ సమావేశంలో పెకింగ్ నించి వచ్చిన వర్తమానాలను నేటికీ తెలియజేయడనీ, ఆయనకవలసిన ఎటువంటి వర్తమానాలూ రాలేదనీ ఆసియా అరబ్‌వర్గపు ప్రతినిధులు అధికారికంగా చెప్పారు ఈ ప్రతినిధులు అదివారంనాటి సమావేశంలో రాజీకి సమయం వచ్చినట్లు భారత ప్రభుత్వం పెకింగుకు సూచించాలని కోరటానికి నిశ్చయించారని తెలియవచ్చింది అది నిజమో, కాదో స్పష్టపరచటానికి భారత ప్రతినిధి నిరాకరించారు

విశ్వరాజ్యసమితి అధ్యక్షుడు ఎంతోజం, ఉత్తరకొరియన్లు భద్రతామండలికి పంపిన సందేశాన్ని వివరించవలసినదిగా వారిని కోరే విషయమై పరిశీలిస్తున్నారు

ముందు మరకులు లేకుండా సంప్రదింపులు జరపటం సాధ్యమయితే శాంతిని కాపాడటానికి మంచి అవకాశాలు ఉన్నవని సమితి కార్యదర్శి ట్రిగ్వీలీ నేడు ఏథెన్స్‌లో ప్రకటించారు ఉత్తర కొరియన్ సందేశం, కిందటేడు పెకింగ్ చేసిన ప్రతిపాదనల వలె ఉన్నదని ఆయన వ్యాఖ్యానించారు

ఉత్తరకొరియన్ సందేశం ఏవిధంగానూ శాంతి ప్రతిపాదనలవలె తమకు కనిపించటం లేదని అమెరికన్ విదేశాంగ కార్యాలయోద్యోగి మెక్ డెర్మాట్ నేడు విమర్శించారు

రాజకీయాలలో పాల్గొననని జనరల్ మెకార్థర్ ప్రకటన

సాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 18: రాజకీయాలలో ప్రవేశించాలనే వుద్దేశం తనకు ఏ మాత్రమూ లేదని జనరల్ మెకార్థర్ ఈనేడ ఇక్కడ ప్రకటించారు

"నా రాజకీయ పదవికి నేను పోటీ చేయగోరటంలేదు పరిపక్వ, రాజకీయమైన విషయాలలో జాతీయగాని ప్రజ కోసం ఎప్పుడూ నేరని ఆశిస్తున్నాను భగవంతుడు అమెరికాను వదలుకూడా అన్న ప్రార్థనతో మీరు రాజకీయంగా నాకు నేరే ఆశయాలేమీలేవు." అని తనకు స్వాగతమీయబడ్డిన బ్రహ్మాండమైన జనసమూహానికి తనమనస్సు స్పష్టం చేశాడు.

బ్రిటిష్ ఛానల్‌లో సబ్మెరైన్ మునక

పోర్ట్స్‌మౌత్, ఏప్రిల్ 18: బ్రిటిష్ ఛానల్‌లో ఆర్ఫేఅన్న పేరుగల జలాంతర్గామి మునిగిపోయింది ఇందులో 75మంది వ్యక్తులు వున్నారు ఈ మునిగిపోయిన అవంతరం అజలాంతర్గామి మరిడి ఏ విధమైన వర్తమానం లేని కారణంగా, ఈ 75మంది బ్రతికి బయట పడగలరన్న ఆసలు అడుగంటి పోయినాయి

చైనాలో మిలటరీ శిక్షణ

హాంకాంగ్, ఏప్రిల్ 18: రాష్ట్ర సైనికులుగా వున్న 3 లక్షమందికి సుష్ఠుగా శిక్షణ ఇచ్చే నిమిత్తం పెకింగు ప్రభుత్వం ఒక పథకాన్ని తయారు చేసినట్లు చైనా పత్రికలు ప్రకటించాయి

ఫౌజా, నుక్వాన్, చైనా రాష్ట్రాలలో శిక్షణ శిబిరాలు నెలకొల్పబడినట్లునూ, అద్భుత ఈ సైనికులకు 5, 6 వారాల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లునూ, గూడా ఈ పత్రికలు తెలియ కెబుకున్నాయి

బీహారు ఆహార పరిస్థితి

అంత మహాదారుణంగా ఏమీ లేదట

కేంద్ర ఆహార డైరెక్టరు జనరల్ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 "బీహారు ఆహార పరిస్థితి క్లిష్టంగానే ఉన్నప్పటికీ, కొంత కొంతమంది చెప్పుకొంటున్నట్లు అంత మహాదారుణంగా ఏమీలేదు"

ఈ మధ్యనే బీహారు చుట్టివచ్చిన కేంద్ర ఆహార డైరెక్టరు జనరల్ ఈ పై అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది ఆయన కేంద్ర ప్రభుత్వానికి తన విశేషిక కూడా పంపించారు పరిస్థితి యింకా క్లిష్టం కాకుండా వుండవలెనంటే, నెలనెలా 100,000 టన్నుల ఆహారధాన్యాలు పంపే యేర్పాట్లు చేయవలసి వస్తుందని ఆయన సూచించినట్లు కూడా తెలుస్తున్నది సదరు సూచనను అనుసరించి గత వారంరోజులనుంచీ రోజుకు 8000 టన్నుల వంతున బీహారు నలుమూలల నుంచీ, ముఖ్యంగా కలకత్తా నుంచి అక్కడికి కదలిపోతున్నట్లు చెప్పుకొంటున్నారు రవాణా యేర్పాట్లు కూడా పూర్తి అయ్యాయట. ఆహారధాన్యాల ధరల విషయమై ప్రభుత్వంవారు కాస్తవిభాపెట్టి ఉండడం మంచిదని కూడా సూచింపబడింది

గత 24 గంటల్లో నే కలకత్తానుంచి సుమారు 4500 టన్నుల ధాన్యం ఉత్తర, దక్షిణ బీహారుల్లోని కాటక ప్రాంతాలకు ఉరుకుల మీద వెళ్లాయి ఒక్కరోజులో యింత మొత్తం ఎన్నడూ వెళ్ళింది లేదు దీనితో ఈ నెల మొదట్నుంచీ కలకత్తా నుండి బీహారుకు వెళ్లిధాన్యం మొత్తం 50,000 టన్నులు

అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లతో పసిఫిక్ ఒప్పందం

ఆలోచనలో ఉన్నట్లు

ట్రూమన్ అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 18 పసిఫిక్ ప్రాంతరక్షణార్థై ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లతో కలిసి ఒకరక్షణ ఒప్పందాన్ని చేసుకోవాలని అమెరికా ప్రయత్నిస్తున్నట్లు ప్రెసిడెంట్ ట్రూమన్ నేడిక్కడ వెల్లడించారు జపాన్‌తో శాంతి ఒప్పందం చేసుకున్న తరవాతకూడా అక్కడ అమెరికా సేనలను నిలిపిఉంచే నిమిత్తం జపాన్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామనికూడా ట్రూమన్ తెలియజేశారు.

కామన్వెల్త్ అధినివేశాలైన ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌లతో అమెరికా చేసుకునే ఒప్పందం 'పరిమితం'గా మాత్రమే ఉండాలని బ్రిటన్ కోరినట్లూ, ఆ అభిప్రాయాన్ని సమర్థించి, ఈ ఒప్పందంలో ఫిలిప్పీన్స్‌ను చేర్చలేదనీ, మొదటి ఆలోచనలను పట్టి ఫిలిప్పీన్స్‌కు కూడా స్థానం ఉండేదనీ లండన్ నుంచి తెలియ వచ్చినది

ఈ విషయమై ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు చేసిన ప్రకటన ఈ విధంగా ఉన్నది

"పసిఫిక్ ప్రాంతంలో 'స్వేచ్ఛా దేశాల ఉనికిని బలిష్ఠంగా చేయటానికై అమెరికా తదితర దేశాలతో కలిసి ప్రయత్నిస్తున్నది జపాన్‌తో శాంతి ఒప్పందాన్ని చేసుకునే విషయమై సంప్రదిస్తున్నప్పుడు ఆస్ట్రేలియా, న్యూజీలాండు ప్రభుత్వాలు అమెరికా ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన చేసినవి సమితి ప్రణాళికలోని 51-52 నియమాలకు అనుగుణంగా, సంయుక్త రక్షణ పరస్పర సహాయ ఒప్పందాన్ని చేసుకోవాలనీ, ఎవరిమీద దాడి జరిగినా ముగ్గురూ కలిసి చర్య తీసుకోవాలనీ ఆ ప్రభుత్వాలు ప్రతిపాదించినవి. ఇటువంటి ఒప్పందానికి గల అవకాశాలను జాన్ ఫాస్టర్‌డలెస్ ఆస్ట్రేలియా, న్యూజీలాండులలో పరిశీలించారు వాటిని కాంగ్రెసు విదేశాంగ వ్యవహారాలకమిటీలు చర్చించినవి.

ఈ అంశానికి సంబంధించిన సంప్రదింపులను, జపాన్ శాంతి ఒప్పందానికి సంబంధించిన సంప్రదింపులనూ కొనసాగించ వలసినదని విదేశాంగ మంత్రి ఎచిసన్, రక్షణ మంత్రిమార్షల్, వా ప్రత్యేక ప్రతినిధి డలెస్‌లకు ఆదేశించాను.

జపాన్ శాంతి ఒప్పందం అయిన తరవాత కూడా, జపాన్‌లోనూ తాత్కాలిక పద్ధతిమీద అమెరికన్ సైనిక బలాలు నిలిచి ఉండే విషయమై జపాన్ ప్రభుత్వంతో సంప్రదింపులను కొనసాగిస్తున్నాము ముఖ్యంగా ద్వీపాల్లో, ముఖ్యంగా ఒకినావా ద్వీపంలో తన సేనలను ఉంచవలసినదని అమెరికా భావిస్తున్నది

ఫిలిప్పీన్స్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందంవల్ల అమెరికాకు అక్కడ కొన్ని సైనిక హక్కులు ఉన్నవి ఫిలిప్పీన్స్‌మీద దాడిజరిగితే అది తనమీద జరిగినట్లే అమెరికా భావిస్తుంది

ఈ ఏర్పాట్లన్నిటివల్లా పసిఫిక్ ప్రాంతమంతటా శాంతి రక్షించబడుతుంది.

ట్రూమన్ విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ అమెరికా దూరప్రాచ్య విధానంమీద తన అభిప్రాయం అందరికీ తెలిసే ఉన్నదని అన్నారు ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, అమెరికాలు ప్రతిపాదించిన పసిఫిక్ ఒప్పందం ఉత్తర అట్లాంటిక్ ఒప్పందంవంటిదేనని ఆయన వివరించారు.

ఈమూడు దేశాలమధ్యనూ రక్షణ ఒప్పందం కుదిరినట్లు ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి స్పెండర్ తేలు ప్రకటించవచ్చునని చేసు లండన్ అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నట్లు వార్తవచ్చినది.

పంజాబు మంత్రివర్గానికి కాంగ్రెసుకు సంఘర్షణ

డా॥ భార్గవ అనుచరుల సంప్రదింపులు

అంబాలా, ఏప్రిల్ 18 తూర్పు పంజాబు ముఖ్యమంత్రి డా॥ గోపీచంద్ భార్గవా గారికిని, ఆయన మంత్రివర్గమునకు ప్రతికూలముగా రాష్ట్రీయ కాంగ్రెస్ అధ్యక్షుడును, కొందరు కార్యవర్గసభ్యులును అందోళన సాగించుచున్నారన ఈ అందోళనము జాతుటకు గైకొనదగిన చర్య విషయమై ఆలోచించుటకు డా॥ భార్గవాగారి అనుచరులు దాదాపు 100 మంది నేడు సమావేశమైరి. ఈ అందోళనకు వారు అందోళన వెల్లడించిరి రాష్ట్రీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఇతర కార్యవర్గసభ్యులు గావించుచున్న ప్రకటనలు అధిష్ఠానవర్గమువారి ఆదేశములకు విరుద్ధమని, అధిష్ఠానవర్గమువారు శిక్షణచర్య గైకొనదగునని సభవారు తీర్మానించిరి రాష్ట్రీకాంగ్రెస్ అధ్యక్షునిపైనను, కొంతమంది కార్యకర్తలపైనను అవిశ్వాస తీర్మానమును ప్రతిపాదింప వీలగునా యను విషయమునుగూడ సభవారు విచారించిరి.

ఇండియాకు అమెరికా ధాన్యం సప్లయి: ప్రజాప్రతినిధుల సభలో బిల్లు ప్రతిపాదన

సెనెట్ సంఘచర్చపై టామ్‌కొనల్లీ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 18: ఇండియాకు ఉచితంగా 30 లక్షల టన్నుల ఆహారధాన్యాలు సరఫరాచేసే విషయంలో తయారు చేయబడిన బిల్లును ప్రతినిధుల సభలో ప్రతిపాదించవచ్చునని, అవసరమైతే అమెరికాన్ని ఋణంగా ఇచ్చే విషయంలో దానిని సవరణ చేయవచ్చునని ప్రతినిధుల సభ నాయకులు నిన్నటిరోజున నిర్ణయించారు

తన్నిర్ణయం ఫలితంగా కొన్ని వారాలుగా నూలుపడి ఉన్న అబిల్లుపై కాంగ్రెసు సత్వరమే చర్యలు తీసుకొనడం సాధ్యమౌతుంది అబిల్లును ప్రతినిధుల సభ విదేశాంగ వ్యవహారాల సంఘ సభ్యులలో అధికసంఖ్యాకులు ఆమోదించారు ఇది అధ్యక్షుడు ట్రూమన్, విదేశాంగమంత్రి డీన్ -అచిసన్‌ల అధ్యర్థనకు అనుగుణంగా ఉన్నది

అనంతరం దానిని ప్రతినిధులసభ నిబంధనల సంఘం పరిశీలించడం ప్రారంభించింది అసంఘ సభ్యులలో కొందరు ఆహారధాన్యాలను ఋణంగా ఇవ్వాలని తలచారు అందువల్ల ఆ బిల్లుమూలపడింది నిన్నటి ప్రతినిధుల సభా నాయకుల నిర్ణయం పర్యవసానంగా దానిని నిబంధనలసంఘ ఆమోదంతో నిమిత్తంలేకుండానే ప్రతినిధుల సభలో ప్రతిపాదించవచ్చును

ఈ లోగా అమెరికా ఇండియాకు ఆహారధాన్యాలు ఎక్కువగా విక్రయించడం ప్రారంభించింది. ఈ ఏడాది ఏప్రిల్ 1 వ తేదివరకు మొత్తం 6,45,000 లాంగ్‌టన్నుల ఆహారధాన్యాలు విక్రయించడం జరిగింది మే నెలలో ఇండియాకు మరి 3,75,000 లాంగ్‌టన్నుల ఆహారధాన్యాలు సరఫరాజరుగుతవి

ప్రభుత్వబిల్లుపై అమెరికా సెనేటుసంఘం చర్చ

వాషింగ్టన్, ఏప్రిలు 18 ఇండియాకు ఆహారధాన్యాలు సరఫరాచేసే విషయంలో ప్రతిపాదించబడిన బిల్లును ప్రస్తుతం సెనేట్ విదేశాంగ వ్యవహారాల సంఘం పరిశీలిస్తున్నది ఆహారధాన్యాలను ఉచితంగా సరఫరా చేయాలా లేక కొంత మొత్తాన్ని ఋణంగా పంపాలా అనే విషయంపై విదేశాంగ వ్యవహారాల సంఘం ఈరోజున చర్చించింది

విదేశాంగ వ్యవహారాల సంఘం 3 గంటలపాటు జరిపిన రహస్యసమావేశానంతరం అధ్యక్షుడు టామ్‌కొనల్లీ పైవిధంగా ప్రకటించారు అవిషయం పైనే ప్రస్తుతం ప్రధానంగా చర్చ జరుగుతున్నట్లు ఆయన చెప్పారు

అబిల్లులో ఇండియాకు 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉచితంగా సరఫరా చేయడానికి అవకాశం కల్పించబడింది

సెనేటర్ కొనల్లీ ఇంకా ఇలా ప్రకటించారు "పదిలక్షల టన్నుల ఆహారధాన్యాలను వెంటనే ఉచితంగాపంపే అవకాశాలను విదేశాంగ వ్యవహారాలసంఘం పరిశీలించింది. ఆనాడు వాటి డాలర్ ఖరీదుకు సరిపోయే రూపాయలతో భారతప్రభుత్వం ఒక ప్రత్యేకనిధి ఏర్పాటు చేస్తుంది అమెరికాకు అవసరమైన ముడిసరకుల ఉత్పత్తి పెంచడానికి ఆ నిధిని ఉపయోగించవచ్చును దానితో ఇండియాలో వ్యవసాయిక ఉత్పత్తినికూడా అభివృద్ధి పరచవచ్చు"

"ఆ బిల్లుపై విదేశాంగ వ్యవహారాల సంఘంలో ఇంకా ఓటింగు జరుగలేదు రేపు మరొక సమావేశం జరుగనున్నది దానిపై విదేశాంగ వ్యవహారాలసంఘం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుంది"

అమెరికన్ విద్యార్థుల ఉద్యమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: అమెరికాలోని విద్యార్థులందరినీ కూడగట్టుకుని, తగినన్ని ఆహార ధాన్యాలుకొని, ఇండియాకు పంపడానికై కూడ న్యూయెట్సులోని ఒక విద్యార్థి సంఘం ఒక ఉద్యమం ప్రారంభించింది కూడ న్యూయెట్సు, ఇంటర్ లూకెలోని స్టాన్ లిడ్జి స్కూల్ విద్యార్థుల సంఘం ఈ సందర్భంలో భారత ప్రధానికి పంపిన తంతివార్తలో ఇలా ఉన్నది - "క్షామ నివారణకు ప్రభుత్వవిధానాలలోని జాప్యాలు కాని, సిద్ధాంతాలలో విభేదాలుకాని ప్రతిబంధకం కాకూడదని మా విశ్వాసం ఈ దేశంలోని విద్యార్థులందరి కృషిని ఏకోన్ముఖంగా నడిపించి, తగినంత ఆహార ధాన్యాలుకొని, ఇండియాకు పంపడానికి మేము ఒక ఉద్యమం ప్రారంభించాము. భారత యువజనులకు మా అభినందనలు."

'న్యూయార్క్‌టైమ్స్' విజ్ఞప్తి

న్యూయార్కు, ఏప్రిల్ 17 అమెరికా ఇండియాకు ఉచితంగా ఇవ్వదలచుకొన్న ఆహారధాన్యాలను పంపే విషయంలో రాజకీయములైన అభిప్రాయభేదాలు ఎంతమాత్రం అడ్డురాకూడదు అని, న్యూయార్కుటైమ్స్ అచిసన్ మొన్న చేసిన విజ్ఞప్తినిగూర్చి ఒక సంపాదకీయం వ్రాసింది

ఇండియాలో ఆహారపరిస్థితి ఇప్పుడు మరీ విషమంగావుంది. ఇండియాలతో రాజకీయ విషయాలలో మన అభిప్రాయభేదాలకు, జీవకారుణ్య మార్గంలో మనం వ్యవహరించవలసివున్న పద్ధతికి ఏమీ సంబంధంలేదు అని గూడా ఆపత్రిక వ్రాసింది

కెనడా గోధుమలు

ఆటావా, ఏప్రిల్ 17: "కెనడామంచి ఉచితంగా గోధుమలను స్వీకరించే విషయమై సెప్టెంబర్, అక్టోబర్ ప్రాంతంవరకూ వేచి ఉండటానికి ఇండియా చేసుకున్న నిర్ణయంలో మార్పేమీ జరగలేదు" అని కెనడా విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ఉద్యోగి నేడు చెల్లడించాడు

కొలంబో పథకంకింద కెనడా దగ్గర కొంత గోధుమను తీసుకొనటానికి ఇండియా అంగీకరించినదని న్యూఢిల్లీనుంచి వచ్చిన వార్తమీద వ్యాఖ్యానిస్తూ అతడు పై విషయాన్ని చెల్లడించాడు

అయిదారుమాసాల్లో కేంద్రమంత్రివర్గ పునర్నిర్మాణం జరిగే సూచన

ఒరిస్సా గవర్నరునియామకంపై కిద్వాయ్ పేచీ: సమష్టిబాధ్యతపై నెహ్రూ-అంబేద్కర్ ఉత్తరప్రత్యుత్తరాలు

(ఆంధ్రపత్రిక విశేషం)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 ఒరిస్సా గవర్నరు అసఫాలీకి మూడుసెలలు సెలవు ఇవ్వడంతో రాజ్యాంగవేత్తల మనస్సుల్లో టక్కప్పులో తుపానువంటి తుపాను బయలుదేరింది

భారతరాజ్యాంగం ప్రకారం గవర్నర్లకు గాని, మంత్రులకుగాని సెలవులు అంటూ ఇవ్వడం ఎక్కడా పొసగదని, మన రాజ్యాంగం 1919 ఇండియాచట్టంతో ఈ విషయంలో బరాబరిగా వున్నదని వీరు వాదిస్తున్నారు అదట్లా గవర్నర్ జనరల్ కు గూడా సెలవును ప్రసాదించింది లేదు

బ్రిటిష్ పార్లమెంటు ఈరాజ్యాంగాన్ని సవరించకముందు గవర్నర్లనుగాని, గవర్నర్ జనరల్లనుగాని, ఒక పరిమితకాలంపాటు పని చేసే పద్ధతిమీద నియమించడం జరిగేది అట్లాగే ఇప్పుడు మన రాజ్యాంగం గూడా గవర్నర్ల హోదా కాలపరిమితిని 5 సంవత్సరాలుగా నిర్దేశిస్తున్నది వారు ఆ అధికారంలో అధ్యక్షుని సమ్మతి వున్నంతకాలం వుంటారు ఆ కాలం 5 సంవత్సరాలకు మించి వుండరాదు అని మన రాజ్యాంగంలో వుంది అయితే రాజ్యాంగంలో ఇంకోవిషయం గూడా వుంది గవర్నర్లు తమవిధులను నిర్వర్తించేవిషయమై, యీ సూత్రంలో ఉటంకించబడని కొన్ని అవసరవిషయాలను పురస్కరించుకుని రాష్ట్రపతి అందుకుతగిన పాఠకోళంకల్పించ వచ్చును అనిఉంది ఇప్పుడు యీ సెలవుయిప్పించడంలో దీనిని ఆధారంగాతీసుకోవడం జరిగింది

అయితే, ఈ 'అవసరాలు' అని రాజ్యాంగంలో యీ సూత్రంలోవున్న యీ మాటకు గవర్నర్లకు సెలవుయిప్పించడం వంటిఅర్థాలు తీసేందుకు వీలులేదని రాజ్యాంగవేత్తలు అంటున్నారు అదీగాక ఇప్పుడు యీ సంప్రదాయాన్ని కొత్తగాయేర్పాటుచేస్తే, ఇక గవర్నర్లు ప్రతివేసంగిలోను ప్రజలడబ్బుతో ఐరోపాకు, అమెరికాకుపోయిగడిపివద్దామను కుంటే, అట్టివిళ్ళు ఇందువల్ల ఏర్పడుతున్నాయని, ఒకవేళ గవర్నర్లకు, మంత్రులకు జబ్బులు అంటూ వస్తేవారు రాజీనామాలు ఇవ్వాలిగాని, ఇట్లా సెలవులు తీసుకొనే పాఠకోళం వుండరాదని ఫలానావారు లేకపోతే పనిజరగదన్న ఆచారం ప్రజాస్వామ్య సూత్రవిహితము కాదని వీరు వాదిస్తున్నారు

పోతే వ్యాధిగ్రస్తులుగా వున్న మంత్రులు అదో పాపంగా తమ బాధ్యతలకు దూరంగా వుండటం, సాధ్యపడితే, ఏదోపని పేరుమీదుగా ఐరోపా పోయి రావడం ఢిల్లీలో కానవచ్చుతూ అవుతున్నట్లుగూడా కన్పిస్తున్నది భారత ఆరోగ్యమంత్రి నిరుటికి మల్లే నే ఈసేడు కూడా యూరపుకు పోతున్నది మాలావా అజాద్ కొన్ని సెలలుగా తీసుకుంటున్నారు ఆయనగూడా ఏదో అంతర్జాతీయ సభకుగాను ఐరోపాకు బయలుదేరుతున్నారు ఆయనతో కూడా ఆసఫ్ అలీ పోతాడను కుంటున్నారు

ఇటువంటి సెలవులు ఇప్పించడం వ్యవహారం ప్రజాసేవాధర్మాలకు విరుద్ధంగా కన్పించి కమ్యూనిస్టు రాజ్యాంగ నిర్మాతలు 1935 ఇండియా చట్టంలోవున్న ఈ పొరపాటాన్ని తొలగించి మన రాజ్యాంగాన్ని దిద్దారని భావించకతప్పదు ఈసందర్భంలో రఫీకిద్వాయీ తగాదా పడటంగూడా కొంత వివరించవలసి వుంది అసఫలీ సెలవు సంగతిమీద తన వాదాన్ని విగిస్తే ఆయనబలం చేకూరుతుంది అట్లా కాక పక్షపాతధోరణిమీద ఆ వాదాన్ని బలాయిస్తే, కిద్వాయీ నిలబడటం కష్టం

కిద్వాయీ ప్రధాన మంత్రికి రాజీనామా ఉత్తరాన్ని అందజేశాడన్న వార్తల్లో నిజం

(2-వ పేజీ చూడుడు)

కమ్యూనిస్టు దేశాలతో నిరాక్రమణ సంధి చేసుకోవాలని అట్లాంటిక్ దేశాలకు ఇటలీ విదేశాంగమంత్రి సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 18: అట్లాంటిక్ ఒప్పందపు దేశాలు కమ్యూనిస్టుదేశాలతో పరస్పరం దురాక్రమణ జరపబోమని హామీ ఇచ్చే నిరాక్రమణ ఒప్పందాన్ని చేసుకోవాలని ఇటలీ విదేశాంగ మంత్రి కౌంట్ స్ఫోర్జా అమెరికన్ విదేశాంగ మంత్రి ఎచిసన్‌కి సూచిస్తూ ఒక లేఖను వ్రాశారు ఈ లేఖ పదిహేనురోజులకిందట ఎచిసన్‌కి అందజేయబడినదనీ, దానిని విదేశాంగ కార్యాలయం పరిశీలిస్తున్నదనీ విదేశాంగ కార్యాలయోద్యోగి మెక్ డెర్మాట్ ప్రకటించారు.

పశ్చిమ రాజ్యాల రక్షణ సమ్మేళనాల్లో దురాక్రమణోద్యోగం లేదని నిరూపించటానికై, అట్లాంటిక్ ఒప్పందపు దేశాలు ఈ ప్రతిపాదన చేయాలని కౌంట్ స్ఫోర్జా హెచ్చరించారు

వివాన సేనానుల సభ

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాల వివాన బలాధిపతులు రెండువారాల్లో ఇక్కడ సమావేశమై, తమ తమ బలాలు పొందిస్తున్న అభివృద్ధిని గురించి చర్చిస్తారని నేడు అమెరికన్ వివానశాఖ ప్రకటించింది.

ప్రజాస్వామ్య కూటమి

లక్నో, ఏప్రిలు 18 ప్రజాస్వామ్య కూటమి కాంగ్రెసునుంచి విడిపోవలెనా, అక్కరలేదా అనే విషయమై వారివారి కచ్చితమైన అభిప్రాయాలు తెలుసుకొందుకుగాను పార్లమెంటు సభ్యులు శిబ్బన్లాల్ సక్సేనాగారు ప్రజాస్వామ్య కూటమితో సాయుధ శిక్షణశిబిరాన్ని, అందులో చేరదలచిన వట్టిన్ని కాంగ్రెసు వారులందరినీ ఒకచోట సమావేశపరచి గోష్ఠిజరుపదలంచినారు సదరు సమావేశం కాన్పూరులో ఈ నెల 28, 29 తేదీల్లో జరుగనున్నది.

ప్రకటన

హిందూపురం శాఖా శాఖ చిలు

మత్తాడు గ్రామములో యుండే శ్రీ జాం మునప్ప భార్య సరస్కు అయిన నేను సర్వులకు తెలియజేయునదేమనగా — నా పెనిమిటి అయిన శ్రీ జాం మునప్ప కొడుకును తరప్ప 12—2—1946 తేది శ్రీ యింటి రిజిస్టరు చేసిన వుయిలు శాఖాలోని కి పెడ్యూలు దాఖలా ఆస్తులు కంగమ్మ అనుభవించుకూడ గతించినది. అటువంటి పుత్రసంతతి కలదు. ఆ పెడ్యూలు దాఖలా ఆస్తులు నా తమ్ముల వాడప్ప, తరప్ప మనూరు 30 సంవత్సరముల నుండి అనుభవిస్తూ గ్రామ వారికి చేయుచున్నారు. నా పెనిమిటికి మనూరు 70 సంవత్సరములు. ఖుర్జి క్షీణితనము లేక యితరుల దుర్బోధనలకు లోబడి పై కనుపరచిన వుయిలు రద్దుచేయను ప్రయత్నము చేయుచున్నట్లు తెలిసినది. అట్టిది చెల్లదు. అయినందుండి పదరి ఆస్తులను దొరకలిగిన దానధర్మాదులు చేయించుకొన్నను అని చెల్లదు.

శ్రీ జాం మతనక్క.

కావలెను

తెలుగులో రెక్కలు, సైన్సు బోధించు

చుటకు అర్హత కలిగిన బి టి అభ్యర్థినుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. డిక్టేటర్ కోర్టు అన్ను గవర్నమెంటు రెట్ల ప్రకారము డియర్ నెస్ అలవెన్సున్ను బాధ్యతకును హాస్టలులో నివాసము వసతి లేదు కాబట్టి చేయబడును. వివరములకు, కరస్పాండెంటు, సెక్రటరీ మెథోడియల్ గర్లుస్ హైస్కూలు, చిత్తూరు

సేలం నోటీసు

మునిసిపల్ ఆఫీసు, కావట్లు

బౌపట్లమునిసిపాలిటీలోని కళశాలలో

వధింపబడు జంతువులకు ఫీజు 1-5-51 తేదీనుండి 31-3-52 తేదివరకు వసూలు చేయుటకు స్పెషల్ ఆఫీసరుగారి చే 27-4-51వ తేదీ సాయంత్రము 4 గంటలకు మునిసిపల్ ఆఫీసువద్ద బహిరంగముగ వేలము జరుగును

(సం) ఇంజనూరి సుబ్బరాజు,
16-4-51. స్పెషల్ ఆఫీసర్

టెండరు నోటీసు

మునిసిపల్ ఆఫీసు, కావట్లు

ఈ దిగువ నుదహరించినవి సప్లయి చేయుటకుగాను 30—4—51-వ తేదీ సాయంత్రము 4 గంటలకు మునిసిపల్ ఆఫీసులో స్పెషల్ ఆఫీసరుగారిచే సీలుబెండర్లు తీసుకొనబడును.

1. Trapezium Pneumatic tyred night soil carts made of iron - Three.
2. 1951-52 సంవత్సరములో మునిసిపల్ ఆఫీసుకు సంబంధించిన అచ్చు పనులు చేయుటకు.

(సం) ఇంజనూరి సుబ్బరాజు,
16-4-51 స్పెషల్ ఆఫీసర్

సరస్వతీ గానసభ, కాకినాడ.

(రిజిస్టర్డు)

28-4-1951 ఆదివారం సాయి 6-30 గంటలకు మహారి(జేపీ) కమల-భరతనాట్యము (మద్రాసు) కాకినాడ కాస్మొపాలిటన్ క్లబ్‌లో

టెండరు

గుంటూరు జిల్లా బోర్డు ఆఫీసు.

గుంటూరు జిల్లా బోర్డు సెంట్రలు ఆయుర్వేద ఫార్మసీకి 1951-52-వ సంవత్సరమునకు కావలసిన జంతు, ఖనిజ, వనమూలికలు ఎండుని, పచ్చని, పీసాలు, డబ్బాలు, వివరాలు పరిశీలించుటకు సీలు బెండర్లు 30—4—51 తేది సాయంకాలము 5 గంటలలోగా జిల్లా బోర్డు ఆఫీసుకు పంపవలయును

ఎడిమిడి అకాల తరుగుదలను మనియార్డరు ద్వారా గాని పోస్టు బిళ్ళలుగా గాని గుంటూరు జిల్లా బోర్డు సెక్రటరీగారికి పంపిన వారికి టెండరు నమూనాలు పంపబడును.

(సం) మద్రెడ్డి గురవారెడ్డి,
వైస్ ప్రెసిడెంటు

వేలం అమ్మకము నోటీసు

ఇందుమూలమున ప్రజలకు తెలియ

పరచునదేమనగా, దిగువ నూతు గవర్నమెంటు లారీలు బహిరంగవేలములో 1951-వ సం॥ ఏప్రిలో 25-వ తేది బుధవారము ఉదయము 11 గంటలకు, కోయంబత్తూరు, ఏరియా ట్రాన్సు పోర్టు ఆఫీసరు (సౌత్) గారిచే, లోయర్ భవాని ప్రాజెక్టు సమీపమున తున్న భవానిసాగర్ నం 8, సివిల్ సప్లయిస్ ట్రాన్సు పోర్టు యూనిట్ వద్ద అమ్మబడును అమ్మకము గురించిన నియమ నిబంధనలు కోయంబత్తూరు ఆర్. ఎస్ పురం, ఏరియా ట్రాన్సుపోర్టు ఆఫీసరు (సౌత్) నుండిగాని, భవాని సాగర్ నం 8, సివిల్ సప్లయిస్ ట్రాన్సు పోర్టు యూనిట్, అసిస్టెంటు ట్రాన్సు పోర్టు ఆఫీసరు నుండిగాని తెలిసికొనవలె.

ఎం ఎస్. కి 8490 సెకండ్ లీజ్ కండీషన్ లారీ 1942 BINL
ఎం ఎస్. కి 8915 సెకండ్ లీజ్ కండీషన్ లారీ 1942 మోడలును
ఎం ఎస్ కి. 218 పోర్టు V-8 మోడలు తున్న 4 లారీ 1945 మోడల్

కోయంబత్తూరు కలెక్టరు.

గంటల పంచాంగం

ఖర సం॥ చైత్ర శు॥ త్రయోదశి
1951 సం॥ ఏప్రిల్ 20 శుక్రవారం

శు॥ త్రయోదశి ఉ 7-48 వరకు తే-6 వ్రా తె రా 2-54 వర్జ్యం ప 12-8 ల 1-36 వ

సం॥ పూర్ణిమ ఏప్రిల్ 21 శనివారం

శు॥ పూర్ణిమ రా 2-59 చిత్ర రా 1-6 వర్జ్యం ప 10-18 ల 11-47 వ

ఆంధ్రపత్రిక

ఉత్తరోత్తరి మీరించిన పరపాట
ఉత్సాహము తన మనుజుల కగిన ఆ,
కొదువను పరిపోయుటకి పరాయణుడు
పరమదక్షతతనుల కెల్లన్ (మహాభారతము)

ఖర సం॥ చైత్ర శు॥ త్రయోదశి
శుక్రవారం

కమ్యూనల్ జి. ఓ. పై క్వెస్చ్నలు తీర్మానం

లక్నో ఒప్పందమును అనుసరించి ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గములు ఉండుటకు భారత జాతీయ కాంగ్రెస్ సమ్మతించిన నాడే 'పాకిస్తాన్'కు అంకురార్పణ జరిగెనని నేడు సర్వత్ర గుర్తింపబడినది. ప్రత్యేక నియోజకవర్గములే భారత రాజకీయ రంగమున ముస్లింలీగ్‌కు ఒక స్థానమును కల్పించెను కాంగ్రెస్ సందుంటున్న ముస్లిం ప్రముఖులు సైతము శాసనసభల సభ్యత్వము కొరకు ఈ ప్రత్యేక నియోజకవర్గములనే ఆశ్రయించుకొని యుండవలసిన విషమపరిస్థితి ఏర్పడెను ముస్లింలలో మత తత్వప్రచారమునకు ఈ ప్రత్యేక నియోజకవర్గములు లీగ్ నాయకులకు మంచి సాధనలయ్యెను ఈ చరిత్రను మనస్సునందు ఉంచుకొనియె భారత రాజ్యాంగమును తయారు చేయునపుడు ప్రత్యేక నియోజక వర్గములు ఉండరాదని కాంగ్రెస్ నాయకులు తీర్మానించిరి ఈ విషయమై రాజ్యాంగ పరిషత్తు సందు "అల్ప సంఖ్యాకుల హక్కుల సంరక్షణ సంఘ" అధ్యక్షుడు గ సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన చరిత్రాత్మక ప్రసంగము ఈ ప్రత్యేక తత్వ ప్రసూతములను చక్కగ వివరించెను గాంధిమహాత్ముడు మాక్డొనాల్డ్ ప్రసాదించిన "సాంఘిక పరిష్కారము"ను ప్రతిఘటించుటకు తన ప్రాణమునుకూడ అర్పింప సంసిద్ధుడయ్యెను. తుదకు హిందూ ముస్లిం సామరస్య సాధనోద్యమమున తనప్రాణమును కోల్పోయెను

ఈ సందర్భములను మనస్సునుపట్టించుకొన్న వారెవ్వరుకూడ ఏవిధమైన "ప్రత్యేక హక్కుల ఉద్యమము"ను సమర్థింపజాలరు మదరాసు అసెంబ్లీయందలి ముస్లింలీగు నాయకులు తమ మతస్థులకు ప్రత్యేక సదుపాయములు కల్పింపవలెనని, ప్రస్తుత పరిపాలనలో తమకు న్యాయము జరుగుటలేదని వాదించినపుడు కాంగ్రెస్ ప్రముఖులు ఈ మనస్తత్వమును తీవ్రముగ విమర్శించిరి కాని ముస్లింలీగు వారి మనస్తత్వమునకును, "కమ్యూనల్ జి వో"ను ఆరాధించు తమ మనస్తత్వమునకును ఏమి వ్యత్యాసము లేదని గ్రహింపజాలక పోవుట విపరీతముగ నున్నది

కళాశాలలందును, ఉద్యోగములందును ఈ "కులనిష్పత్తి" సిద్ధాంతమును అనుసరించి, తమ కులస్థులకు తీరని అన్యాయము జరుగుచున్నదని ప్రచారము చేసి అధికారమునకు వచ్చిన జస్టిస్‌పార్టీవారు క్రిందటి ఎన్నికలలో పూర్తిగ సామరస్యము లేకుండపోవుటకు గమనించిన ప్రజాసామాన్యమునకు ఈ విషయములలో విశేష శ్రద్ధాసక్తులు లేవని గ్రహించుకొన్నవారు కూడ ఏవిధ మ

క్రీడారంగం

జటప్రోల్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మదరాసు, ఏప్రిల్ 19: జటప్రోలు కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గత పాయంకాలం తిరుచి పోస్టింగు యంగ్‌స్టర్సు జట్టు మూడు గోల్సు ఎక్కువ చేసి డైవమాన్ జట్టును ఓడించింది తిరుచి జట్టు 8 గోల్సు, డైవమాన్ జట్టు 2 గోల్సు చేసినవి

ఈ విజయం ఫలితంగా తిరుచి జట్టు క్వార్టర్ ఫైనలు కాండులో ప్రవేశించింది

ఇండియా టేబుల్ టెన్నిస్ జట్టు విజయం

సౌర్‌బ్రకెన్, ఏప్రిల్ 18: ఇండియా టేబుల్ టెన్నిస్ జట్టు ఈ రోజున సౌర్ జట్టును ఓడించింది ఈ ఆటతో భారత టేబుల్ టెన్నిస్ జట్టు యూరపు పర్యటన సగం పూర్తి అైంది

మెన్స్‌సింగిల్సులో ఆరు ఆటలలోను, ఇండియా జట్టు గెలుపొందింది పురుషుల్ పోటీలలో మూడు ఆటలలోను ఇండియా జట్టే గెలుపొందింది.

స్టువర్ట్ బ్రిటేషన్ హాకీ టూర్నమెంటు

మద్రాసు, ఏప్రిల్ 18: మద్రాస్ క్రికెట్ క్లబ్ యూజమాన్యం క్రింద జరుగనున్న స్టువర్ట్ బ్రిటేషన్ హాకీ టూర్నమెంటు మొదటి రౌండులో రెండు గోల్సు రిజర్వ్‌పోలీసు జట్టుకు, ఇస్లామ్ జింఖానా జట్టుకు గత పాయంకాలం చేపాక్‌లో జరిగిన ఆటలో రెండవ పర్యాయం డ్రా అయినది రెండుజట్లు ఒక్కొక్కగోలు చేసినవి

ఇంటర్‌రైల్వే హాకీ టూర్నమెంటు

హైదరాబాదు, ఏప్రిల్, 18 ఇంటర్ రైల్వే హాకీ టూర్నమెంటులో ఈ పాయంకాలం సికింద్రాబాదులో జరిగిన ఆటలో సైదాబాద్ స్టేట్ రైల్వేజట్టు ఏడు గోల్సుతో రైల్వేబోర్డు జట్టును ఓడించింది రైల్వేబోర్డు జట్టు గోలు చేయలేదు, సైదాబాద్ స్టేట్ రైల్వే జట్టులోని సెంటర్ ఫార్వర్డ్ వెంకటస్వామి 4 గోల్సు చేశాడు.

అంతర్జాతీయ బాడ్‌మింటన్ టూర్నమెంటు

పోర్టహేగన్, ఏప్రిల్ 18: ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ బాడ్‌మింటన్ టూర్నమెంటు పెన్సిడబుల్సు ఫైనల్‌లో మలయా ఆటగాండ్రు ఆంగ్ బోలెమ్, ఇస్మాయిల్‌లో విజయం సాధించారు రాత్రి 15-9, 15-8 స్కోరుతో డెన్మార్కు జట్టు స్కారక్, కాబల్ కర్టన్‌లను ఓడించారు.

పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో డెన్మార్కు మహిళటాసీ ఆమె గెలుపొందింది.

కలకత్తాలో స్టేడియమ్

కలకత్తా, ఏప్రిల్ 18 ఈడెన్ గార్డెన్సులో కాంక్రీ స్టేడియమ్ నిర్మించే విషయంలో బెంగాల్ క్రికెట్ అసోసియేషన్, నేషనల్ క్రికెట్ క్లబ్ ప్రతినిధులతో సర్దుబాటుజరిపే నిమిత్తం ఇండియా క్రికెటు కంట్రోలుబోర్డు అధ్యక్షుడు ఎ ఎస్ డీ మెల్లో నేడు విమానంలో బొంబాయినుండి ఇక్కడికి వచ్చారు.

అయన తిరిగి శుక్రవారంనాడు బొంబాయి వెళ్లుతారు.

మానవీడన్ రాజాస్ క్లబ్ టెన్నిస్ టూర్నమెంటు

నెల్లూరు, ఏప్రిల్ 18 మానవీడన్ రాజాస్ క్లబ్ టెన్నిస్‌టూర్నమెంటు నిన్నటిరోజున ప్రారంభమైనది. సింగిల్స్‌లోటీలలో 38 మంది, డబుల్సుపోటీలలో 18 జట్లుపాల్గొనుచున్నవి.

నిన్నటిఆటలఫలితాలు ఈ క్రిందివిధంగా ఉన్నవి —

సింగిల్సు-16 గేమ్సులలో ఎక్కువగెలిచిన వారు.

కె బి ఎస్ శాస్త్రి 9-4 స్కోరుతో పి వేణుగోపాల్‌ను, పి ఎల్. వరదారెడ్డి 12-10 స్కోరుతో జానకిరామారావును, కె ఎస్ మూర్తి 9-7 స్కోరుతో కె ఎస్ జాకాను, పి జాకబ్ 9-1 స్కోరుతో ఇ పట్టాభిరామిరెడ్డిని, ఆర్ సుబ్బారావురెడ్డి 9-7 స్కోరుతో బి ఆర్ రాఘవరెడ్డిని, ఎ పోల్ 9-4 స్కోరుతో ఎస్ బి సుబ్బారావును, టి, కె జానకిరామయ్య 9-8 స్కోరుతో కె గోపాలరావును ఓడించారు

డబుల్స్ పోటీలు: మూడు సెట్లలో ఎక్కువ గెలిచినవారు

బి బి ఎస్ కృష్ణమూర్తి, పార్టనర్ 6-1, 6-0 స్కోరుతో పి ఎల్ వరదారెడ్డి, పార్టనర్‌ను, తోకూరుల్లా, ఆర్. ఎస్ రెడ్డి 6-3, 6-8 స్కోరుతో బి రాఘవరెడ్డి, శంకరేశ్వరరావులను, జానకి రామయ్య, జానకి రావులను 6-7, 6-4, 6-8 స్కోరుతో కె ఎస్. శాస్త్రి, యు. ఎస్ జానకిలను ఓడించారు.

బెవిన్ అంత్యక్రియలు

లండన్, ఏప్రిల్ 18: ఈనెల యిక్కడ వివిధదేశ రాయబారులు కార్మికప్రతినిధులు తుదిగౌరవం చెందుతులు మొదలైన ప్రముఖుల సమక్షంలో మాజీ బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ అంత్యక్రియలు జరిగాయి

మదరాసు ధరలు

మదరాసు ఏప్రిల్ 19

బంగారం పెండి నేడు మధ్యాహ్నం 1 గంటకు పవరము 1 కిలో ఎత్తుగలబాక్సు పేల్చుబాక్సులతో రు 80 8 0 పిట్టా బంగారం తులం 118 12 0 నూనె బంగారం 117 4 0 పేపరుపెండి తులం 100 8 (నెద) 92 2 0 పెండి తులం 1 8 2 1 0

వెండి శుద్ధనగ: (531 పా 1 కిలో ఎత్తుగల పిడి గల పెట్టెలో - పేల్చుబాక్సులో కలా) కొత్త కోకమాండర్ రు 222, 223

వేరుశనగకాయ ఫిబ్రవరి బిల్ 3% యస్ఎంయస్ 3 (550 పా) రు 440 0-0

పెంబాయి కాయ (37½ పౌండుల గల కట్టా) ఒకటికి క్వింటాలు రు 40 0 9

అమ్మకం

560 పౌండుల గల బాయిక ఒకటికి "పరపాలపుపేట" 560 0 0

శ్రీ పద్మధార "కాకి" (2 అందము) రు 100 6 0

బొంబాయి పెండి బంగారు మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 19: నేడు బొంబాయి మార్కెట్ అమ్మకాలు మూతబడి ఉన్నవి. కరెంటు నేడాతిరోజు నేడు. ఫుటలు పా అ

కులనిష్పత్తి ఉత్తరువు

అనధికార తీర్మానానికి కౌన్సిల్ ఆమోదం

ప్రభుత్వవైఖరిని వివరిస్తూ విద్యామంత్రి ప్రసంగం

బుధవారము మధ్యాహ్నం కౌన్సిల్ తిరిగి సమావేశమైనప్పుడు శ్రీ ఎస్ రంగారెడ్డి (కడప) ప్రవరగము మీద కొనసాగించుచు ఏ ఒక వర్గమునకు ప్రాబల్యము కాకుండా పౌరులందరికి సమానావకాశము వుండునట్లు చూచుట అవసరమని కళాశాలల ప్రవేశమునకు నియమించ బడిన పలహాపంచములు సరిగ పనిచేయుట లేదు ఈసందర్భమున నియమములు వుండుట అవసరము ఉద్యోగుల సమర్థతను నియమించుట కనుక ఒక విధానము వుండవలెనని చెప్పి తీర్మానమును బలపరచిరి

శ్రీ కె టి ఎం ఇబ్రహీం మాట్లాడుచు ఎన్నికల ముందు పీట్లు పంచాదించు కొనుటకై ప్రభుత్వములో వున్నవారు పౌరులందరికి సమానావకాశములు కలుగజేయుటకు పీలుగ రాజ్యాంగమును సవరించుట అవసరమని ఇండియా ప్రభుత్వమువారిపై వత్తిడితీసుకు రాగలదనిరి

ఈ బాటికైనా ప్రభుత్వము రాజ్యాంగ సభలో ముస్లింలీగువారు అనుసరించిన మార్గంలోనికి వచ్చినందుకు సంతోషముగ యున్నదనిరి

మోహన్‌హెన్నుమన్ తీర్మానమును బలపరిచిరి

శ్రీ యస్. వి. ఆదిత్యన్ మాట్లాడుచు సమర్థులకు, అన్ని కులములకు న్యాయము జరుగవలెనన్న కళాశాలలను ఎక్కువ చేయుట ఒక్కటియే మార్గము. అంతవరకు ఈ సమస్య శాశ్వతముగ పరిష్కారముగాదు శాస్త్రీయ చిక్కును పురస్కరించుకొని అదర్శప్రాయమైన రాజ్యాంగ సూత్రములను సవరించవలెనంటుట మన దురదృష్టమనిరి

శ్రీ మాధవమీనన్: అర్టు కళాశాల విషయములో చిక్కులు ఏమీ లేవనిరి

కమ్యూనల్ జి ఓ మన అమలు జరుగుట కన్న వృత్తి కళాశాలలలో స్థానములను పెంచవలెననిరి

శ్రీ అత్మకూరి గోవిందాచారి మాట్లాడుచు ఇట్లు చెప్పిరి: స్వతంత్ర భారతములో కులము, మతము అని చర్చించుట సిగ్గుచేటు ఈ సందర్భమున రాజ్యాంగమునే మార్చవలెనంటుట ఆశ్చర్యముగ వున్నది ఇది ఏమీ పెద్ద పనుస్థకాదు మార్కులను, శాతములను ఎక్కువచేసిన చిక్కు తీరిపోతుంది అసలు ఈ విషయములో దృఢదృష్టి మారవలెను ఆర్థిక సమానత, సమానావకాశములకు కృషి జరుగవలసి యున్నది రాజ్యాంగమును మార్చవలెనంటుటకు బదులు కళాశాలను ఎక్కువ చేయవలెనని ప్రభుత్వమును కోరుట మంచిది విద్యాభివృద్ధికొరకు ఋణము చేసినామా, పోలీసుపోస్టు చేసినా జాతిసమ్మతే మే, ఇకనుంచియైనా కులము, మతము మరచిపోయి సర్వజనసుఖముకొరకు కృషి చేయవలెనని కోరుచున్నానని

శ్రీ జయరామరెడ్డి తీర్మానమును బలపరిచిరి

శ్రీ డి ఎం కుమారస్వామి మెందలియార్ సుప్రీంకోర్టు తీర్మానమును ఉల్లంఘించుట తమవుద్దేశ్యముగాదని చెప్పి, తీర్మానమును బలపరచినవారికి కృతజ్ఞత తెలిపిరి

ప్రభుత్వాభిప్రాయం

న్యాయమంత్రి శ్రీ మాధవమీనన్ ప్రభుత్వ దృక్పథమును వివరించుచు ఇట్లు చెప్పిరి తీర్మానము విషయములో ప్రభుత్వము తటస్థముగ వుండగలదు, ప్రభుత్వము తీసుకొనవలసిన కర్తవ్యప్రస్తావన వచ్చినందున నేను మాట్లాడవలసి వచ్చింది ఇది చాలవివాదాంశమైనందున అధికారములో వున్నవారు చాలజాగ్రత్త మాట్లాడవలసి యుండుంటిది వ్యక్తిగతముగావాకు, జాతాజాతివారికులముల వారిగ గాక పుద్యోగములను పోటీకివదులుట మే లాభము కాని ఒకకులము ఒక జిల్లాగాక మొత్తమువిూద న్యాయముజరుగునట్లు చూచుట అవసరము సమర్థతగుర్తించి రొక్కువ ప్రస్తావనజరిగింది పాశ్చాత్య దేశములలో మార్కులుగాక క్లాసులుపట్టి సమర్థతనిర్ణయించిరట మన విశ్వవిద్యాలయములు కూడ ఆ పద్ధతినిఅవలంబించిన మంచిదేకాని 75% వచ్చినవారికి 74% వచ్చినవారికి సమర్థతలో తేడా దేమ ఉండగవున్నదో బోధపడకుండా యున్నది అర్టు కళాశాలలలో అవలంబించే విధానము నే వృత్తికళాశాలకు కూడ వర్తింప చేయవలెనని సూచించిరి అర్టు కళాశాల విషయములో ఇబ్బంది ఏమీలేదు అర్టు కళాశాలలకు సంబంధించి అంతవరకు కుల నిష్పత్తి పుత్తర్యు వర్తించదు కాకపోతే కులాలన్నింటికి ముఖ్యముగ వెనుకబడిన జాతివారికి న్యాయము జరుగ వట్లు చూడవలెనని ప్రిన్సిపాల్సును కోరితిమి ఇది రాజ్యాంగమునకుగాని, సుప్రీంకోర్టు తీర్పుకు గాని విరుద్ధవిషయ అవదని అనుకుంటున్నాను వృత్తికళాశాలలు ముఖ్యముగ ఇంజనీరింగు వైద్యకళాశాలలో చిక్కుగ యున్నది ఆదిత్యన్ చెట్టుక్రింద పాఠములు చెప్పకూడదాయనిరి పలహా కాగానే వుండిగాని అవరణీయముగలేదు. కళాశాలలను ఎక్కువ చేయకూడదా యనిరి ఇదే కులధర్మముగనే కనిపించును కాని ఒక ఇంజనీరింగు కాలేజి ఏర్పాటుకు రు 4 కోట్లు కావలెను ఒకవేళ డబ్బుపారబోసినా ఒక్కొక్కజాతి తయారయ్యే విషయముగాదు మనకు కావలసినది కావలసి యున్నది

వెనుకబడిన వారికి సంబంధించిన రాజ్యాంగసూత్రములు అసంబద్ధముగ యున్నవి విద్యాసంస్థలలో హరిజనులకు వెనుకబడిన వారికి స్థానములను ప్రత్యేకించరాదని ఎన్నరూఅనరు. రాజ్యాంగము యథాతథముగవున్నప్పటికి కూడ రిజర్వు చేయుటకు వీలులేదు రాజ్యాంగ నిర్మాతల ఉద్దేశ్యము అది అని అనుకోను సుప్రీంకోర్టుతీర్పును ఉల్లంఘించ కపోతే నేనాతిరోకాను నేను. ఇతరుల జా అ

మధ్య ప్రదేశ్ మద్యనిషేధ చట్టము క్రమమైనదే

రాష్ట్రీయ హైకోర్టు నిర్ణయము

నాగపూరు, ఏప్రిల్ 18 1938 సం॥పు మధ్య ప్రదేశ్ మద్యపాన నిషేధ చట్టము రాజ్యాంగ విధానమునకు అనుగుణమైనదేనని నాగపూరు హైకోర్టు ఫుల్ బెంచ్‌వారు నిర్ణయము గావించిరి కొంతమందికి వారి ఆర్థిక ప్రతిపత్తిని బట్టి అలవాట్లను బట్టి లైసెన్సు లిచ్చుటకు ప్రభుత్వమున కధికారము కలదు 7వ నిబంధన రాజ్యాంగ విధానమునకు విరుద్ధమని న్యాయమూర్తులు అభిప్రాయపడిరి ఈ చట్టము మండి కొంతమందిని మినహాయించు 29 (2) సెక్షను రాజ్యాంగ విధానమునకు విరుద్ధమని న్యా॥ హిదాయతుల్లాగారు ప్రత్యేక తీర్పులో చెప్పిరి చట్టమునందలి 7వ నిబంధన, 7 వ ఏ నిబంధన గూడ రాజ్యాంగ విధానమునకు విరుద్ధమని ఆయన చెప్పెను

ఏమైనా హరిజనులకు వెనుకబడిన వారికి రిజర్వుచేయవలసినదే రాజ్యాంగ నిర్మాతల ఉద్దేశ్య మదే కాని ఆర్టికల్ 26 (2) అందు కూడ అభ్యంతరముగ యున్నది కమ్యూనల్ జి ఓ వుండవలెనుట నామర్థాయని బ్రాహ్మణ విద్యార్థులకు చెప్పకూడదని న్యాయస్థానము అట్లా చెప్పినా నాస్తవ విషయమును మరచలేను తరతరాలుగ ప్రత్యేక సౌకర్యములు అవకాశములువున్న ఒక కులమువారితో పోటీకి నిలబడుటకుగాను అడుగుపడివున్నవారు పైకెదుర్చుటకు చేయూతనిచ్చుట అవసరము వృత్తి కళాశాలల ప్రవేశమునకు ఇష్టమొచ్చిన వారిని ఎంచే అధికారము ప్రభుత్వమునకు వుండకూడదని కొందరనిరి ప్రభుత్వోద్యోగుల, విద్యుల రాజకీయ బాధితుల బిడ్డలు మొదలైనవారికి పలహాయము చేయుటకుగాను ప్రత్యేకించిన 12 సీట్లలో 9 ఒక కులమువారికిఇవ్వవలసివచ్చినది కమ్యూనల్ జి ఓ వుండాలనేవారు, రద్దుకావలెనువారు కులతత్వవాదులని పరస్పరము నిందించుకొనుట అలవాటు అయింది మళయాళీగ వారిని బ్రాహ్మణులతో పోటీచేయుండని చెప్పగలను కాని రక్షణ కావలసినవారున్నారు రాజ్యాంగమును మార్చకుండా ఈ సందర్భమున ఏమి చేసినను సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించినట్లే అవుతుంది కనుక సుప్రీంకోర్టు తీర్పు అనంతరమా రాష్ట్రంలోని స్థితిని ఇండియా ప్రభుత్వమువారికి వివరపరచుట ఒక్కటే రాజమార్గము ఈప్రభుత్వము ఇదివరకే వారికి అన్ని విషయములు తెలియజేసి యున్నారనిరి

అంతట తీర్మానము ఓటుకుపెట్టి ఆమోదింపబడినట్లు ప్రకటింపబడిన తరువాత సభ బాణాదాపడెను

8 ఇరిగేషన్ స్కీములు మంజూరు

మదరాసు, ఏప్రిల్ 17 మంత్రివర్గ ఆహారోత్పత్తి సంఘము నిన్న పాయంత్రము సమావేశమై ఎనుమూరు రుర్ లక్షల నిలువగల 8 ఇరిగేషన్ స్కీములను మంజూరు చేసిరి

అవిఏవన (1)కర్నూలు జిల్లాలో కర్నూలు కడప కాలాల్ మండి మూరివరం గ్రామము వరకు రు 86,458 ల ఖర్చుతో చానెల్ త్రవ్వుటకు మంజూరు చేసిరి దీని క్రింద వాలుగ గ్రామములలో 882 యకరములు పొగ అయి 440 టన్నుల ఎక్కువ పంటపండగలదని అందజాచేసిరి (2) పశ్చిమగోదావరి ఆరాదాల్లంక చానెల్ క్రింద అండర్ టనెల్ కట్టి దాని క్రింది ఆయకట్టు బుడమేరు తిమ్మిలేరు వరదపాలు కాకుండా రక్షణ పైళ్ళ కరకట్టు చేయుటకు రు 1,86,505 లు మంజూరు చేసిరి దీనివల్ల 1865 టన్నుల బియ్యము ఉత్పత్తి కాగలదని అంచనా చేసిరి (3) నెల్లూరుజిల్లాలో రు 60 వేలు ఖర్చు చేసి ఉత్తర అనుబూరు చెరువును మరమ్మత్తు చేయుటకు (4) చిత్తూరు జిల్లాలో కెడ్డిరేవుల పుంట మరమ్మతుకు రు 52 వేలు (5) నెల్లూరుజిల్లాలో కృష్ణారెడ్డి కొత్తగుంట మరమ్మతుకు రు 44 వేలు మంజూరు చేసిరి మరో 8 స్కీములు వచ్చే జిల్లాకు పెండిన వానిని మంజూరు చేసిరి

ప్రభుత్వోద్యోగులకు ఇండ్లద్దె అలవెన్సు

మదరాసు ప్రభుత్వంవారు 1951 ఏప్రిలు 1 నుండి యీదిగువరీతి కమ ఇండ్లద్దెల అలవెన్సుల మంచ్చునట్లు ప్రకటించిరి

మదరాసు నగరంలో మన్నవారికి రూ 40 నెలజీతం లోపువారికి రూ 7 రూ 40—80 లోపు వారికి రూ 9 రూ 80—150 లోపు వారికి రూటికి రూ 10 కనీసం రూ 10 యిత్తురు పైగా రూ 2 యిత్తురు రూ 150 నుండి 167 వరకూ గలవారికి అలవెన్సు తో కలిసి 167 తగ్గకుండా యిత్తురు

ఈదిగువ మునిసిపాలిటీ లందున్నవారికి రేట్లు: విశాఖపట్నం, విజయనగరం, కాకినాడ, రాజమండ్రి ఏలూరు. విజయవాడ, బందరు, గుంటూరు నెల్లూరు, బళ్ళారి, కంచి, వేలూరు, సేలం, కోయంబత్తూరు, కడలూరు, తంజావూరు, కుంభకోణం, నాగపట్నం, తిరుచిరపల్లి, మధుర, దిండిగలు తూతుకుడి, తిరునల్వేలి, పలంకోట, కోజికోడు, పాలఘాట్, మాంగళూరు చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం రూ 40-80 జీతంవారికి రూ 7 రూ 80-100 ల వారికి రూ 9 రూ 100-150 వారికి రూ 12 రూ 150-162 వారికి మొత్తం రూ 162

ఇతర మునిసిపాలిటీలందు కాలూకాలు ముఖ్య పట్నములందున్నవారికి రూ 150 మించనివారికి నెలకు 8 చొప్పున యిత్తురు రూ 150-158 వారికి మొత్తం రూ 158

ఉచితంగా ఇండ్లు పొందనివారికి యీ అలవెన్సు యిత్తురు మదరాసులో రూ 81-150 వరకు జీతంగల్గి మదరాసు హోలాసు అలవెన్సు పుచ్చుకుంటున్నవారికి ప్రాతిపదికలో గాని క్రొత్తదికేటుగాని ఏది ఎక్కువయితే అది యిత్తురు

సేల్సుటాక్సు తగ్గింపు

పువ్వులు, మాంసం, చేపలు విక్రయించువారికి సేల్సుటాక్సు ఏప్రిలు 1 తేదీ నుండి ప్రభుత్వంవారు యీ దిగువరీతి తగ్గించిరి

సాలీనా రూ 10000-15000 విక్రయంగల వారికి సాలీనా రూ 96 రూ 15000-20000 వ్యాపారం మంజూరికి సాలీనా రూ 144.

ప్రభుత్వ సిబ్బంది తగ్గింపు

3339 కి ఉద్వాసన

మదరాసు, ఏప్రిలు 18 సిబ్బంది తగ్గింపు పునర్నిర్మాణ కమిటీవారి శిఫారసు మనుపరించి ప్రభుత్వము షుమారు 60 లక్షలు పొదుపు చేసినదని ఆర్థికమంత్రి శ్రీ గోపాల రెడ్డి నేడు కవున్సిల్లో తెలిపిరి

శ్రీ ఆర్ నూర్యనారాయణరావు ప్రశ్నకు సమాధానమిచ్చుచు 1950 జూన్ ఆఖరువరకు 46 గెజిటెడ్ ఉద్యోగులు, 722 పర్మానెంటు ఉద్యోగులు, 2571 మంది కాంట్రాక్టు తగ్గించబడినవియు, అందువలన పొదుపు రు 2591234 ల ఖర్చు తగ్గగలదని మంత్రిగారు తెలిపిరి

ఇదేగాక సెక్రటేరియట్, మరికొన్ని డిపార్టుమెంటులలో 12½% తగ్గింపువల్ల రు 25 35 లక్షల ఖర్చు తగ్గినదనియు, మార్కెటింగ్ సిబ్బంది తగింపువల్ల రు 12 వేలు, 817 ఫీర్కా సప్లయి ఆఫీసర్లు, కాంట్రాక్టు బదులు 220 ఆసిస్టెంటు కాలూకా సప్లయి ఆఫీసర్లను నియమించుటవల్ల రు 8 29 లక్షలు, ఫారెస్టు ఇంజనీరింగ్ సిబ్బందిని తీసివేయుటవల్ల 22 వేలు పొదుపరమునకు ఖర్చు తగ్గుతుందని శ్రీ రెడ్డిగారనిరి

పని పెరిగినందున గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగములు సృష్టించబడినవి కాని ఎన్ని పుద్యోగములు వేసినదీ కొంతఖర్చు అవుతుంది లెక్కలు తీయుట వృథాశ్రమ అవుతుందని ఆర్థికమంత్రి తెలిపిరి

జమీందారీలలోని విద్యాసంస్థలు

మదరాసు ఏప్రిల్ 18 రెవిన్యూ మంత్రి శ్రీ పీతారామరెడ్డి నేడు కౌన్సిలు కవున్సిల్లో జమీందారీరద్దు చట్టమువల్ల 14 విద్యాసంస్థలు దెబ్బతిన్నవని తెలిపిరి

శ్రీ భీమారావు (బళ్ళారి) ప్రశ్నకు సమాధానమిచ్చుచు 1949 సెప్టెంబరు 7నుండి విజయనగరం మహారాజావారి సంస్కృత కళాశాల, సంగీత కళాశాలలు ప్రభుత్వమే నిర్వహించుచున్నవనియు 1950 డిసెంబరు వరకు వీనిమీద రు 89424లు ఖర్చు అయిందనీ శ్రీ పీతారామ రెడ్డి తెలిపిరి

చేనేతవారి సత్యాగ్రహం

కవున్సిల్లో పరిశ్రమలమంత్రి వ్యాఖ్య

మదరాసు, ఏప్రిల్ 18: చేనేతవారిపట్ల నిరాకరణలు వసూలు చేసిన కొందరు ఏదో ఆందోళన చేయుచున్నట్లు కనబడుటకుగాను సత్యాగ్రహము చేయుచున్నారని పరిశ్రమల మంత్రి నేడు కవున్సిల్లో శ్రీ ఆర్ నూర్యనారాయణ రావు ప్రశ్నపై జరిగిన ప్రశ్నోత్తరములలో చెప్పిరి

ప్రభుత్వము చేనేతవారికి నూలు సప్లయి చేయుటకు కాయకర్తల కృషి చేయుచున్నదనియు, సత్యాగ్రహము అవసరమని మంత్రిగారనిరి

ప్రేరేపణవల్ల గాక కాస్తవముగ నూలు లేనందున సత్యాగ్రహము జరుగుట లేదా యని జనాబ్ ఫరూకీ అడుగగ గౌరవ సభ్యుని అభిప్రాయముతో అంగీకరించజాలమని మంత్రిగారనిరి

చేనేత సత్యాగ్రహుల అరెస్టు

పరవస్తు పేట, ఏప్రిల్ 17: శ్రీకాకుళం జిల్లా పల్లెకాలల కాంగ్రెసు అధ్యక్షుడు శివరామమూర్తిగారు దినుకు ప్రకటన గావించిరి,

ఈ 16 వ చేనేత సత్యాగ్రహులను మద్రాసు ప్రభుత్వమువారు అరెస్టు చేయుట వలన చేనేతవారి ప్రాథమిక హక్కులను తిరస్కరించినట్లే అయినది తమ జీవితావసరములకై ఎన్నో విధముల ప్రభుత్వమును అర్థించి, భంగపోయిన చేనేతవారు గత్యంతరములేక సత్యాగ్రహమునకు దిగిరి నూలు సంపకములో సమర్థనీయ పద్ధతిని పాటించలేక పోయిన ప్రభుత్వమువారు నూలుఆడిగిన వారిని అరెస్టుచేయుటకు ఎంతమాత్రము సమర్థనీయముకాదు?

పర్వాపురంతాలూకా కొప్పర్రు గ్రామములో జరుగనున్న పశ్చిమ గోదావరిజిల్లా సహకార సమావేశము ఈ 21, 22 లలోకాక 24, 25 లలో జరుగగలదని ఆహ్వాన సంఘాధ్యక్షుడు కందల రాయుడుగారు తెలియజేయుచున్నారు.

రంగాగారి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 "సత్యాగ్రహం చేస్తున్న చేనేత పనివారిని అరెస్టుచేసి జైలులో పెనేటంతఅపకీర్తిపుపనికి మద్రాసు ప్రభుత్వం దిగుతుందని నేను అనుకోలేదు నూలు కొరతవల్ల తమకుకలుగుతున్న యిక్కట్టులను ప్రజల దృష్టిలోకి తేవటానికి ప్రయత్నంగా జరుగుతున్న సత్యాగ్రహం ఇది, ఈ సత్యాగ్రహం వెనుక రాజకీయపైన ఉద్దేశాలేమీ లేవు ఇట్టి సందర్భంలో ప్రభుత్వం యిలాంటి పనిచేయడం చాలా శోచనీయం" అని రంగాగారు ఈవేళ ప్రకటించారు.

చెన్నరాష్ట్రమునకు నూలుకోటా

మదరాసు, ఏప్రిల్ 18 పరిశ్రమలమంత్రి శ్రీ పెరుమాళ్ స్వామిరెడ్డి నేడు కవున్సిల్లో అఖిల భారత నూలు కాసీనుండి చెన్నరాష్ట్రి కోటాను 26 05% నుండి 88%కు పెంచవలెనని ఇండియా ప్రభుత్వమును కోరుతున్నామని తెలిపిరి.

ఆహారపు ఓడలు

బ్రిటనుకు ఢిల్లీ అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిలు 18 అమెరికా నుంచి కెనాడానుంచి ఆహార ధాన్యాలను తెచ్చుకొనుటకుగాను ఓడలను కొన్నింటిని ఇవ్వవలసిందని ఇండియా బ్రిటన్‌ను అర్థించింది

బ్రిటన్ ఈ అభ్యర్థనను గౌరవిస్తుందనే న్యూఢిల్లీ వారు భావిస్తున్నారు (స్వ వి)

రక్షణశాఖ కొనుగోళ్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 రక్షణశాఖ కొనుగోళ్ల విషయంలో తగిన పిశాచ్చులు చేసే నిమిత్తం భారతప్రభుత్వం అధికారులతో గూడిన ఒక పుపసంఘాన్ని నియమించింది

జీపుకార్ల గందరగోళం, జానిమీద పార్లమెంటులో విమర్శలు ఫలితంగా ఈ కమిటీని యేర్పాటు చేయడం జరిగింది

వీరు త్వరలోనే లండన్‌కు పోయి, మన కొనుగోళ్ల వ్యవస్థను పరిశీలించిన తర్వాత త్వరలోనే ఈ విషయమై ప్రభుత్వ ప్రకటన వెలువడుతుంది. (స్వ వి)

"విదుదలై" ధరావత్తు కేసు

మదరాసు, ఏప్రిల్ 18: "విదుదలై" అను తమిళ దినపత్రిక ధరావత్తు రూ 1000 రాజాగారికి ఖుత్తు పరచినట్లు, క్రొత్తగ రూ 10000 ధరావత్తు కట్టమనియు 1949 సం॥ మదరాసు ప్రభుత్వంవారు రెండు ఉత్తరువులు చేసియుండిరి ఈ రెండుఉత్తరువులు రద్దుచేయమని సంపాదకులాలు శ్రీమతి కె ఎ మణియమ్మగారు కాళులుచేసిన అర్జీ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాజమన్నారు, న్యా॥ పోడుమందరం గారులు నిరాకరించుచు నేడు తీర్పు చెప్పిరి అర్జీదారుతరపున ఎస్. ముత్తయ్య ముదల్యారు వాదించుచు, మొదటి ధరావత్తు క్రమము ఎమర్జెన్సీ ఆర్డు 4 (1) సెక్షన్ సెక్షను ప్రకారము రద్దు చేయుచు ఉత్తరువును, రూ 10000 అత్యధిక మొత్తము కోరు రెండవ ఉత్తరువు 8 (2) సెక్షను ప్రకారం జారీ చేసినదియు ప్రభుత్వంవారు దురుద్దేశంతో జరిపినదనియు, ప్రభుత్వం కాంగ్రెసు మంత్రివర్గం గలది కనుక, తమిళవాడు కాంగ్రెసు అధ్యక్షులుగ కామరాజనాడారుగారు, తమకు మిగిలియున్న ఏకైక ప్రతిపక్షాల పక్షమున ప్రచురిత కజగం పత్రికను అణచి వేయుటకై ప్రేరేపింపక ప్రభుత్వంవారు యీ ఉత్తరువు చేసినదనియు, తెలిపిరి పైగా మూతన రాజ్యాంగ విధానం అమలునకు వచ్చినాక, ధరావత్తు "రాజాగారికి" ఖుత్తు పరచితిమనుట సమంజసం కాదు కనుక, ఉత్తరువు క్రమవిరుద్ధమనిరి

జడ్జీలు తమ తీర్పులో యీ వాదములన్నింటిని ఖండించుచు, పత్రికలో ఆక్షేపణీయమను వ్రాతలున్నందున ధరావత్తు ఖుత్తు పరచుకొనుట సక్రమమే యనిరి మంత్రులు కాంగ్రెసు సంస్థ ప్రేరేపణపై ఉత్తరువు జారీ చేసినదనుటకు తగిన సాక్ష్యం లేదనియు, రాజాగారికి ఇండియా వ్యవహారములలో శౌర్యం యింకను ఉన్నట్లు ఇండియా ప్రభుత్వచట్టం (1935) 7 వ సెక్షను యింకను అమలు పందున్నట్లు అడాప్టేషను ఆర్డులో నున్నందున, మేజిస్ట్రేటు ఉత్తరువు సక్రమమేయనిరి పత్రికా సలహా సంఘమువారు అందరు బ్రాహ్మణ పత్రిక యజమానులే సలహాదారులుగా నున్నందున వారి సలహా మేరకు ద్వేషంతో చేసింది కాదను వాదము కూడ నమ్మదగినది కాదు అడ్వకేటు జనరలు చెప్పినట్లు, 10000 ధరావత్తు కోరునట్టి ప్రధాన మేజిస్ట్రేటు ఉత్తరువు పరిపాలనకు సంబంధించింది కాని, న్యాయవిచారణకు సంబంధించినది కాదు రాజ్యాంగ చట్టం అమలు జరిగిన తరువాత, యీ పుత్తరువులు క్రమ విరుద్ధములనుట గూడ సరికాదు ధరావత్తు ఖుత్తు పరచుకొనుట, క్రొత్తది అడుగుట యిచ్చుట అన్ని ముందే జరిగినవి కనుక, ఉత్తరువు లన్ని సక్రమంగానే నిర్వహించ బడినవి కనుక, అర్జీ నిరాకరించ బడినదనిరి

సుప్రీము కోర్టుకు అపీలు చేసుకొనుటకు న్యాయ శాస్త్ర విషయమను సందేహము లేదు యిందు లేవు కనుక, అనుమతి కోరగా నిరాకరించ బడెను.

రేడియో

ఏప్రిల్ 21 శనివారం

విజయవాడ

ఉ 7 తెలుగువార్తలు 7-15 మద్రాసు (వి)వరకు 7 30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వార్తలు

మ 1 మద్రాసు (వి) వరకు 1-30 ఆంగ్లమున వార్తలు 1 40 హిందీలో వార్తలు 1 50 తెలుగున వార్తలు

సా 5 30 కర్నాటకసంగీతం 6 ఆంగ్లమున వార్తలు 6 10 సాధారణ ప్రకటనలు వాతావరణము 6-20 ఉత్తర మరాఠీపద్య శ్లోకం ఉత్తరాంధ్ర జనాలకు 6 30 గ్రామసీమల కార్యక్రమం మంత్రి అభివృద్ధి ఉపాయములు పైరుల పెంపుట ప్రసంగం రామనీతం విశేషాల ప్రకటనలు వాతావరణము 7 తెలుగున వార్తలు 7 15 గ్రామసీమల కార్యక్రమం పిల్లలకు సంగీతం (వి) అపూర్వసహోదరులు గొల్లబామ హనుమంతు అంటూ మధుమాల 7-30 ప్రకటనలు శతక శతక ఆత్రేయ పదేప

బ్రిటన్ మీద కమ్యూనిస్టు చైనా విమర్శ

లండన్, ఏప్రిల్ 18 క్రిందటి గురువారం నాడు హాంకాంగ్‌లోని బ్రిటిష్ అధికారులు యంగ్ పాయో అనే సైనికాధికారిని జప్తుచేసు కోవడం శేషలం పచ్చి కొంగతనమే అని పేర్కొనుచుంటుందనీ, కమ్యూనిస్టు చైనాను రెచ్చగొట్టడానికి అమెరికాను చాంగ్ కై షేక్‌ను బలిపీఠంపటానికి బ్రిటన్ పనిగట్టుకొని తహతహలాడుచు సహాయమంత్రి తోడేళ్ బ్రిటన్‌ను తీవ్రంగా విమర్శించాడు.

శ్రీ వేంకటేశాయ యాత్రా స్పెషల్

ఉత్తర దేశయాత్ర

రైల్వే అర్డరు నెం. T.M 8775/172

33 క్షేత్రములు. 45 రోజులు

3-వ తరగతి స్పెషల్ బోగీ

కాశి, గయ, ప్రయాగ, హరిద్వార్, హృషీకేశ్, బదరీ మొదలగు 33 పుణ్యక్షేత్రములు గల ఉత్తరదేశ యాత్ర

11-5-51 మదరాసు సెంట్రలునుండి బయలు దేరును. 3-వ తరగతి టికెట్టు రెండు పూటలు భోజనముతో సహా రు 390-లు

26-4-51 లోగా టిక్కెట్టు 1-కి రు 50/-లు చొప్పున అడ్వాన్సు చెల్లించి, మీ టిక్కెట్టు రిజర్వు చేయించుకోవలెను 30-4-51 లేదీ లోగా పూర్తిసొమ్ము చెల్లించవలెను.

వివరములకు: పి ఎస్. ప్రకాశరావు, అర్డరుపైజరు, 83, రామస్వామివీధి, మద్రాసు-1

†

శీర్షమునకు అర్థము

ప్రభు మీను చెప్పినమాట వినండి. "నిన్నువలె నీపొరుగువాని ప్రేమించవలెను" ఈబాటే జీవనము విజయవగలది గాని ఒకటి మనము మరచి పోకూడదు ఈలాగు ప్రేమించుటలేక జీవించుట మన కసాధ్యము. తండ్రియైన దేవుడు అనుగ్రహముండవలెను ఈలాగు ప్రవర్తనకై. మనిచేయుటకై ఆయన కృప అవసరము

The Roses, Kotagiri, Nilgiris.

బుక్కరిసిన 7-వ వారము

జనతా టాకీస్‌లో (పల్లవరం)

సంసారం

ప్రజలు కోరినందున

రోజూ 3 ఆటలు మ 2, సా 6, రా 10గం

BLEACH YOUR SKIN

మీ నల్లచర్మం తెలుపు చేసుకొండి

అమెరికా తదితర యూరోపియన్ దేశముల శాస్త్ర పరిశోధన అన్నియు ప్రాచీన భారతశాస్త్ర విజ్ఞానమునీద ఆధారపడినవే

"హార్ క్రీం వైద్యశాస్త్రంలో యివివరకెన్నడు కనిపెట్టని అద్భుతమైన పరిశోధన అది నల్లచర్మాన్ని తెలుపుచేసి ముఖమునకు పట్టువలె మెత్తదనమును చేకూర్చును మచ్చలు మొటిమలు, మొదలైన వాటిని పోగొట్టును ఇది 24 గంటలలో పనిచేయును మంచి వాసనగలది

ఖరీదు పెద్దసైజు రు 5/ చిన్నసైజు రు 3/ పోస్టేజి 12 అణాలు అధికం డాబాలు యింగ్లీషు లోనే వ్రాయాలి

American Trading Corporation (A P M) Pull Bangish, Delhi

ప్రజలకు దివ్య తరుణము

మీరు రు 2-6-0 లు మాత్రము పెట్టుబడి సొమ్ము చెల్లించండి రు 1,024/-లు సంపాదిస్తారు వేలే పిన్నలు, పెద్దలు, స్త్రీలు, పురుషులు మా మాచుయల్ మనీ సర్క్యులేషన్ కంపెనీలో చేరండి కోరిన వారికి వివరములు ఉచితముగా పంపబడును

"వెల్ - విష్ మూచుయల్ బెనిఫిట్ కంపెనీ" 31, వాలర్సు రోడ్డ, మద్రాసు-2

స్టాకిస్టులు కావలెను

ధనోక్వెల్

అన్ని సెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

రాష్ట్రవార్తలు

చిత్తూరు జిల్లా

బల్లగొండజిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ఇచ్చట ఇటీవల జరిగినది అందు స్వామి రామానందతీర్థగారు నల్గొండ, వరంగల్లు జిల్లాల అరాచక పరిస్థితులను తాము ఢిల్లీ అధిష్ఠానానికి నివేదించినట్లును, ప్రతి తాలూకాలోను కాంపులు ఏర్పాటుచేయ నిశ్చయించినట్లును తెలిపిరి.

ప్రొద్దుటూరు

ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యకర్తల కాన్ఫరెన్సు శ్రీ ఎస్. తిలక్ గారి అధ్యక్షతనయి యీ 8 న ఇచ్చట బహిరంగసభ జరిగినది ఆ. శా పోషలిస్టుపార్టీ అధ్యక్షుడు నన్నపనేని వెంకట్రావు, నుద్దూరి అన్నపూర్ణయ్య, పుట్టంరాజు శర్మ, కూర్మాంజనేయశర్మ, టి. వి. శ్రీనివాసశాస్త్రివారి, రత్నసభాపతిగార్లు కూడా సభలో పాల్గొనిరి. సభా ధ్యక్షుడు తన ప్రసంగములో చేనేత సంఘములు ముసాలవారిగా నుండక ఒక ఒక చేనేత కార్మిక సంఘముగా రూపొందవలెనని ఆశించిరి

చిత్తూరు

స్థానికబోర్డు హైస్కూలు 97-వ వార్షికోత్సవము జిల్లాబోర్డు అధ్యక్షుడు ఎస్ పి వెంగట్రాయ నాయుడుగారి ఆధిపత్యమున ఈ 18 న జరిగినది స్కూలు విద్యార్థులు తయారు చేయించుకొన్న డా॥ రాజేంద్రప్రసాద్ గారి చిత్రపటమును కలెక్టరు రామచంద్రన్ గారు ఆవిష్కరించిరి. బోర్డు ఉపాధ్యక్షుడు ఎ. బలరామరెడ్డిగారు విద్యార్థులకు బహుమానములు పంచిపెట్టిరి.

రాష్ట్రీయోపాధ్యాయ పండిత పరిషత్తు ఉపసంఘ తృతీయ వార్షికోత్సవము ఇచ్చట ఈ 8 న జరిగినది ఉదయము విషయ నిర్ణయసభ టి శ్రీనివాసరావుగారి అధ్యక్షతను జరిగినది. సాయంకాలము నగరి కె వరదాచార్యులు (ఎం ఎల్. ఎ గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రోపన్యాసకుడు వి వేంకటరాఘవశర్మ, కె. వాసుదేవశాస్త్రి, వి రామయ్యగార్లు సాహిత్యాది విషయములపై ప్రసంగించిరి ఉద్యోగము చేయుచూ ట్రయినింగుకు వెళ్ళిన పండితులకు ఆకాలములో పూర్తి జీతము లీయవలెనని ఒక తీర్మానము చేసిరి

ధర్మవరం

చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెసు వారు ఈ 16 నుండి నుద్రాసులో జరుపనున్న సత్యాగ్రహ ప్రదర్శనములలో పాల్గొనుటకు గాను ఇచ్చటినుండి చింతాచెలువపిళ్లయ్య జ్యాగర్త కొండప్ప, సిద్ధవాతం బాలవారాయణ, నద్ది చినముసెప్ప, జల్ల పద్దప్ప అనువారు ఎన్నికైరి

కడప

ఈజిల్లా సోషలిస్టుపార్టీ యాజమాన్యమున ఈ 7 వ ఇచ్చట జరిగిన బహిరంగసభలో రాధాకృష్ణమూర్తి, నుద్దూరి అన్నపూర్ణయ్య, గౌతమబిందూ, పుట్టేంద్ర సాధకర్మగార్లు ఉపన్యసించిరి టి. వి శ్రీనివాసరాఘవాచార్యులుగారి వందనములతో సభముగిసెను

ఉగాదినాడు గిల్డ్ ఆఫ్ సర్వీస్ సభ్యులు హరిజన, క్రైస్తవ వాడలను దర్శించి 50 మంది పేద పిల్లలకు వస్త్రములు పంచిపెట్టిరి కె రామసుబ్బమ్మగారు హరిజనులతో ప్రసంగించుచూ వారి పారిపుద్ధ్యము మొదలగు నియమములు పాటించకున్నచో వారి సంఘోన్నతికై జరుగు సర్వ ప్రయత్నములు వృథాకాగలవని హెచ్చరించిరి పటరాజన్ పతిగారు కొన్ని గీతములను పంచిపెట్టిరి గిల్డు వారు జనాబ్ ఖాదర్ మొహిద్దీన్ సాహెబ్; పటరాజన్ పతిగార్లను అభినందించిరి

స్థానిక ప్రముఖులిచ్చిన విరాళముల మూలముగా అంజనేయ స్వామివారి ఆలయము ఎదురుగా ఏర్పాటైన 'మెర్క్యురీ లైటు'కు రిఫ్లెక్టర్ జిల్లాజడ్జి టి భుజంగరావు గారు పుగాదివాడు మీటనొక్కిరి ఆ సందర్భములో ఎస్ ఎస్ రామస్వామిగారి అధ్యక్షతను సభజరిగినది.

మహిళాసమాజ స్థానిక శాఖకు లక్ష్మి విజేకానంద మూర్తిగారు అధ్యక్షురాలుగను, బాలసుబ్రహ్మణ్యంపతి ఉపాధ్యక్షురాలుగాను, రత్నం గోపాలరావు పతి కార్యదర్శినిగాను, సరస్వతమ్మగారు సంయుక్త కార్యదర్శినిగాను, కృష్ణమూర్తిగారు కోశాధికారిగాను, పరశురెడ్డి పతిగారు క్రీడలశాఖ కార్యదర్శినిగాను ఎన్నికయిరి కార్యవర్గ సభ్యులుగా పేటీసభలో రాజన్ పతి, పి నారాయణరెడ్డి పతి, ఎలీషాపతి, వైద్యనాథన్ పతి, శ్రీనివాసరావు పతిగార్లు ఎన్నికయిరి

హిందూపురం

అనంతపురంజిల్లా గ్రామాభ్యుదయ సంఘ సమావేశం జిల్లాకలెక్టరు టి కె జాన్యగారి అధ్యక్షతను ఇటీవల ఇచ్చట జరిగినది కల్లూరి సుబ్బారావు (ఎం ఎల్ ఏ), పి సి సి సభ్యుడు వాగిరెడ్డిగార్లు తదితరప్రముఖులు హాజరైరి గ్రామాభ్యుదయాధికారి డి మూర్తి నారాయణరావుగారు పరిగి, హిందూపురం, మడకశిరా తాలూకాలలో యింతవరకు అమలు జరిగిన కార్యక్రమమును వివరించిరి వేపనిలో గ్రామాభ్యుదయశిక్షణకు ఒక పక్షము రోజుల పాటు పాఠశాలను నడుప నిశ్చయించిరి కల్లూరి సుబ్బారావు, ఎల్ వి నారాయణప్ప, జి రామశాస్త్రిగార్లతో కూడిన ఒక ఉపసంఘమును ఏర్పాటుచేసిరి

ఈ సమావేశముజరిగిన సేవామందిరములో నూలువడుకు పోటీలో గెలుపొందినవారికి కలెక్టరుగారు బహుమానములు పంచిపెట్టిరి సేవామందిర విద్యార్థుల విన్యాసములను కలెక్టరుగారు మెచ్చుకొనిరి.

స్థానిక ప్రభుత్వ మాధ్యమిక బాలికా పాఠశాల దినోత్సవము ఈ 14వ ప్రాంతీయ స్కూల్స్ ఇన్స్పెక్టరు యస్ యమ్ ఇస్మాయిల్ సాహేబుగారి అధ్యక్షతన జరిగినది ప్రాధానోపాధ్యాయిని, మిస్ కమలగారు స్కూలు నివేదికను సమర్పించిరి. కల్లూరి సుబ్బారావు (ఎం. ఎల్. ఏ) బాలికలకు బహుమతులు పంచిపెట్టిరి డాన్సు నాటక ప్రదర్శనముతో కార్య క్రమము ముగిసినది.

అఖిలభారత జమైతులేమా మహాసభకు ఏర్పాట్లు

హైదరాబాదులో చురుకుగా సాగుతున్నాయి

హైదరాబాదు, ఏప్రిల్ 18 అఖిలభారత జమైతులేమా వార్షిక మహాసభను హైదరాబాదులో ఈ నెల 27 నుంచి జరపడానికి ఏర్పాట్లు బహు చురుకుగా సాగుతున్నాయి మౌలానా హుసేన్ అహ్మద్ మదానీగారు అధ్యక్షత వహిస్తారు కాశ్మీరు జాతీయ మహాసభ ప్రధానకార్యదర్శి మౌలానా మహమ్మద్ సయ్యదుగారుకూడా తీసభకు వస్తారు. ఇండియాలోనూ, పాకిస్తానులోనూ ఉన్న తమ రాయబారులందరినీ ఈ మహాసభకు ప్రతినిధులను పంపవలసిందిగా యీవత్తు ఇస్లాము దేశాలవారూ ఆహ్వానించారు. అప్పని ఫ్లానుకు నెరిచిన సర్దార్ నజబుల్లాన్ ఖాన్ గారు కూడా సభకు హాజరవుతారని తెలిసింది స్వ వి.

కమ్యూనిస్టు కల్లోలిత ప్రాంతంలో వినోబాభావే పర్యటన

నీకిందరాబాదు, ఏప్రిల్ 18 ప్రస్తుతం తెలంగాణాలోని కల్లోలిత జిల్లాల్లో పర్యటిస్తున్న ఆచార్య వినోబాభావేగారు బాపాపు 86 కల్లోలిత గ్రామాలను సావధానంగా చూచిన మీదట మే నెలలో తమ పర్యటన పూర్తి చేయబోతున్నారు

ఈ తెలంగాణా పర్యటన ప్రారంభించేముందర వినోబాభావేగారు హైదరాబాదు ముఖ్య మంత్రి యం కె వెల్లోడీగారితోనూ, రి విన్యూ మంత్రి రామకృష్ణ రావుగారితో తెలంగాణాలోని కమ్యూనిస్టు పరిస్థితినిగూర్చి ముచ్చటించారు అంతకు క్రితమే ఆయన హైద్రాబాదు సెంట్రల్ జైలులకువెళ్లి, అందులో నిర్బంధింపబడి యుండిన కమ్యూనిస్టు ఖైదీలతో మాట్లాడివచ్చారు వరిమిలాను ఆయన ఆ కమ్యూనిస్టు డిటెన్యూల కొఱకు హైదరాబాదు ప్రభుత్వానికి తెలియజేశారు వారు మొఱపెట్టుకున్న ఆ కష్టనిష్ఠురాలను ప్రస్తుతం అధికారవర్గాలవారు శ్రద్ధగా చిత్తగిస్తున్నారు.

సుల్తాన్ బజారులోని లేడిస్ క్లబ్ ఆవరణలో సతీ ఎస్. ఎన్ రెడ్డిగారి యాజమాన్యమున ఈ 15న 'ఆహార వారం' సమావేశము జరిగినది సభకు న్యాయమూర్తి ఆర్ ఎస్ నాయక్‌గారు అధ్యక్షత వహించిరి మూడపాటి హనుమంతరావు, మిస్ బి జెట్లెట్ శ్రీమతి సంగం లక్ష్మీబాయిగార్లు ప్రసంగించిరి

సూర్యాపేట

ఇటీవల స్వామి రామానందతీర్థా సమక్షములో లంబాడి విద్యార్థుల వసతి గృహ నిర్మాణమునకు గాను ఒక సంఘము ఏర్పాటైనది ఆ సంఘాధ్యక్షుడుగా ధరావతు హనూ, ఉపాధ్యక్షుడుగా రామావతు పక్షూ కార్యదర్శిగా బూక్యా రఘుపతి, సహాయ కార్యదర్శిగా ధరావతు రఘుపతి, కోశాధిపతిగా యం సుబ్బారావుగార్లు ఎన్నికైరి సభ్యులుగా మరి 12 మంది ఎన్నుకోబడిరి.

తిరుత్తని

కంచిరాజు గురవరాజు కండ్రికయందలి శ్రీరామకృష్ణ సేవాసమితి పందమవార్షిక మహోత్సవము నెన్నపురి శ్రీరామకృష్ణ మఠాధిపతి శ్రీయుతజానంద స్వామివారియాజమాన్యమున ఈ 10 వ జరిగినది టి దీనదయాళు, శేషాద్రి వెంకటరమణగారలు శ్రీరామకృష్ణ, వివేకానందుల జీవితచరిత్రలను గూర్చి ఉపన్యసించిరి ఈమహోత్సవమును పురస్కరించుకొని సేవాసమితివారు అనాథ బీదలకు విరివిగా అన్నదానమొనర్చిరి జొజ్జా కృష్ణదాసుగారు హరికథా కాలక్షేపమొనర్చిరి

త్రిత్యాగరాజ స్వాములవారి ఆరాధన మహోత్సవ సంఘమువారి యాజమాన్యమున ఒక వారమురోజులపాటు త్రిత్యాగరాజస్వామి వర్ధంత్యుత్సవములు జరిగినవి ఎ శ్రీరాములాయుడు టి కె సంతానం పిళ్లై, టి కె బాలరాజు, ఎ గురుస్వామి, శ్రీమతులు డి లలిత' డి ప్రభ, శ్యామల, టి కె పరోజిని, తిరువేంగాడు సుబ్రహ్మణ్యంపిళ్లై, మురిముత్తుపిళ్ళై మున్నగు వారనేకులు పాల్గొనియుండిరి

ఈ 11, 12 లలో ఈ తాలూకాలో రెండు రుక్కుల వర్షముపడినది గైతాంగ మిది శుభప్రదముగ భావించుచున్నారు.

బళ్లారి

దాదాపు 26 సంవత్సరములపాటు స్థానిక పత్రికా రచయితగా పనిచేసిన కీ శే పట్టం శ్యామరావుగారి చిత్రపటమును మునిసిపల్ కమిషనరు వై గురురెడ్డిగారు ఈ 13 న ఆవిష్కరించిరి పురపాలకోన్నత పాఠశాల వార్షికోత్సవమునకు ఎస్. ఎం శాస్త్రిగారు అధ్యక్షతి వహించిరి ప్రధానోపాధ్యాయుడు బి మాధవరావుగారు నివేదిక సమర్పించిరి డి వేణుగోపాలాచారిగారు శ్యామరావుగారి గుణగణములను శ్లాఘించిరి వైర్మన్ ముండ్లూరి గంగప్పగారు బాలురకు బహుమతులు పంచిపెట్టిరి

ఆలూరు

ఈ 14, 15 లలో ఇచ్చట గ్రామాభ్యుదయోత్సవములు జరిగినవి జిల్లా కలెక్టరు జి. రామిరెడ్డి గారధ్యక్షతవహించిరి టి బి రాఘవరావుగారు స్నాతకోపన్యాసమిచ్చిరి బళ్లారి బసలివన శాలవారు బలప్రదర్శనములు గావించిరి కుమారి ఇంద్రాణి దేవిగారు నృత్యము చేసిరి చెల్లమ్మగారు పాటలు పాడిరి "అవార్" సంఘమువారు ఆర్కెస్ట్రా వాయించిరి కుమారి అనసూయ వీణ వాయించెను టి కృష్ణమూర్తి, ఆర్ హనుమంతరావుగార్ల వందనములతో సమావేశము ముగిసెను.

రాయదుర్గం

ఈ 16న నిప్పాణిగారి అధ్యక్షతను ఇచ్చట ఒక బహిరంగసభ జరిగినది వరదా చిన్నప్పగారు కాంగ్రెసు ప్రభుత్వ విధానములను విమర్శించిరి లీగాల వెంకటప్పగారు స్థానిక రైతులపరిస్థితి 'కాంటూర్ బండింగు' బావుల త్రవ్వకము చేయుంద కలవనిరి నిప్పాణిగారి తుది పలుకులతో సభ ముగిసినది.

హైదరాబాదు పెద్దల ఢిల్లీ పయనంలోని అంతర్యం

హైదరాబాదు, ఏప్రిల్ 18 : నేటి ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లిన దిగంబరరావు మిందూ, రామకృష్ణరావుగార్లు సంస్థానాల మంత్రిని కలుసుకొని, హైదరాబాదు మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన కొన్ని ప్రతిపాదనల విషయమై అయనతో చర్చిస్తారని ఇక్కడి రాజకీయవర్గాలవారు విశ్వసిస్తున్నారు అఖిలభారత ప్లానింగు కమిషను సమావేశ సందర్భంలో హైదరాబాదు ముఖ్యమంత్రి యం. కె వెల్లోడీగారు ప్రస్తుతం ఢిల్లీలోనే ఉండడం వీరి ఆ సంభాషణలకు కొంతకు కొంత తోడ్పడవచ్చునని అభిజ్ఞ వర్గాలవారు తలపోస్తున్నారు

హంతకులుగా పరిగణింపబడిన తహసీల్దార్ల విడుదల

నీకిందరాబాదు, ఏప్రిల్ 19 ఇరవైయైదు మందిని హత్యచేసినారనే నేరం మోపబడి నట్టి నల్గొండ, కులపాకు తహసీల్దారు ఎస్ ఎం హుసేన్, వకీలాబాదీ గార్లను నల్గొండ ట్రిబ్యూనల్ ప్రత్యేక న్యాయమూర్తి ఎస్ ఆర్ ముర్డీకర్ గారు ఇవాళ వదలివేశారు.

హత్యచేయబడిన ఆ 25 మందినీ ఈ ముద్దాయీలు వరుసగా నిలుచుకోమన్నారనీ, అలా నిలుచుకున్న మీదట వారిలందరినీ కాల్చి చంపారనీ పిరిపై నేరం మోపబడింది.

గత మార్చినెల ప్రారంభంలో యీ ముద్దాయీలు పోలీసులనూ, మిలటరీని కంటబెట్టుకొని, నల్గొండజిల్లాలోని కొలికుంటగ్రామానికి వెళ్ళి, ఆ ఊరు పూరంతా కమ్యూనిస్టు కేంద్రమని అనుమానపడి, కొంతమందిగ్రామస్థులను కాల్చివంపారట

ముద్దాయీలు కేవలము ఆత్మరక్షణార్థ మయ్యే కుపాకులు పేల్చారని న్యాయమూర్తి తీర్మానించాడు.

మానుకోట అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ మూసివేత

మానుకోట అగ్గిపెట్టెల కార్ఖానా మూసివేసి, కార్మికులకు జీతములు యివ్వకనే పంపివేయ మున్నారను సమాచారం తెల్సుకొని లేబరు డిపార్టుమెంటు వారు తగు చర్య తీసుకొని మువసుబు కోర్టు ద్వారా యిప్పించుటకు ప్రయత్నించు చున్నారు

యాపర్ల గ్రామములో ఈ 23 న మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు శేషగిరిరావుగారి అధ్యక్షతను రవీంద్ర గ్రంథాలయ పంచమ వార్షికోత్సవము జరుగును

గద్వాల పురపాలక సంఘ సమావేశం

గద్వాల, ఏప్రిల్, 18 : పునర్నిర్మితమైన గద్వాల మునిసిపల్ కమిటీ ప్రథమ సమావేశము ఈ 12 వ జరిగినది సమావేశమునకు అధ్యక్షత వహించ వలసిన డిప్యూటీ కలెక్టరు గారు గ్రామాంతర మందుండిరి తాసీల్దారు గారు సభకు హాజరు కాలేదు ఒక సభ్యుడు తన నియామకమును గూర్చి జరీదాలో ప్రకటన జరిగి యుండనందున అధ్యంతరము లేవదీసిరి ఇంకొక సభ్యుడు రికార్డు వ్యవహారములు తెలుగులో జరగ వలెననిరి మరొక సభ్యుడు ఉర్దూలో, హిందీకి వేరను లేదనిపలికి ఉర్దూభాషనే వుపయోగించమనికోరి 'జరీదా'లో పేర్లు ప్రకటించ బడినందున ముఖ్యమైన చర్చనీయాంశములు వున్నప్పటికిని సభ వాయిదా పడింది స్వ వి

మద్యనిషేధచట్టం ఉల్లంఘనలు

గద్వాల

ఈ 9 వ తాండ్రపాడు గ్రామ కాంగ్రెసు కార్యదర్శి సుంకన్న గౌడుగారు రాయచూరు నుండి ఇబ్ ఇన్‌స్పెక్టర్లను పిలుచుకువెళ్లి సింధనూరులో 85 గాలన్లు, కటుకనూరులో 80 గాలన్లు, ఒకబండి, ఒకరిత్తి, ఎద్దులు, పులికల్లు గ్రామంలో 5 గాలన్లు బండ్లదూది తాండ్రపాడులో 185 గాలన్లు కల్లును పట్టించిరి

అయిజగ్రామములో ఈ 7 వ చేనేత సహకార సంఘము సకలార్థ సాధక సంఘములు స్థాపించ బడినవి అయిజ కాంగ్రెసు నాయకుడు దేశాయి వరసింగరావు, అంజుమన్ ఇన్‌స్పెక్టరు అలంపూరు, తదితర ప్రముఖులు సంఘోద్దేశములను గూర్చి వుపన్యసించిరి

తెలంగాణా అల్లర్లు

మదరాసు, ఏప్రిల్ 16 హెచ్ వి ఆర్ అయ్యంగారు, ఇండియా ప్రభుత్వం హోమ్ కార్యదర్శి నేడిదటికి తెచ్చినపుడు, తెలంగాణాయందు కమ్యూనిస్టు అల్లర్లు ఏడాది క్రిందటకన్న యింపుడు బాగా తగ్గినవనియు, మదరాసు ప్రభుత్వంవారు ఆంధ్రదేశంలో పరిస్థితులను అదుపులో నుంచకలిగిరనియు ప్రశంసించిరి అయ్యంగారు అండమానుదీవులకు పంపిరి

చిత్తూరుమండల పండితమహాసభ

తిరుత్తని, ఏప్రిలు 18 ఈ జిల్లాపండితుల మహాసభ నిన్నటిదినము చిత్తూరుబోర్డు హైస్కూలులో తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయ ఆంధ్రశాఖాధ్యక్షులు కోరాడ రామకృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగినది చిత్తూరుజిల్లాబోర్డు అధ్యక్షులు ఎస్ పి వెంగట్రాయ నాయుడుగారు సభను ప్రారంభించిరి పూతలపట్టు శ్రీరాములురెడ్డి గారు సభ్యులకు స్వాగతమిచ్చిరి సభలో పారస్వతవిషయకమైన చర్చల నేకములుజరిగినవి పండితుల హక్కు భుక్తములను గూర్చియు పండితులస్కేళ్ళలో చేయవలసినమార్పులను గూర్చియు తీర్మానములు గావించిరి

ఈ మండలపండితసంఘ పక్షమున ఏటేట జరుపదలచిన పండితుల పారస్వతపోటీపరీక్ష నిధికి వెంగట్రాయ నాయుడుగారు భూరి విరాళమొసంగుటకు వాగ్దానమొనర్చిరి అందు పై పరీక్షలు యీ 26 వ చిత్తూరులో జరుప నిశ్చయించిరి ఈ మహాసభకువచ్చిన ప్రతినిధులందరకును "వెంకటరామా అందుకో" చిత్తూరుబ్రాంచివారు భోజనవసతులు ఏర్పాటుచేసిరి (స్వ వి)

అనకాపల్లిలో అగ్నిప్రమాదం

అనకాపల్లి, ఏప్రిల్ 16 ఇచ్చటి లక్ష్మీదేవిపేటలో నిన్నరాత్రి అగ్నిప్రమాదము జరిగినది 26 పూరియిళ్లు కాలిబోయినవి దాదాపు రు 10 వేల ఆస్తి నష్టమైయుండవచ్చు. (స్వ వి)

మదరాసు వార్తలు

శ్రీ డి పద్మనాభన్ ఐ. సి. యస్

మదరాసు, ఏప్రిల్ 18. శ్రీ డి పద్మనాభన్ అకాలముగ ఐ సి యస్. సర్వీసు నుండి విరమించుకొని న్యాయవాది వృత్తి అవలంబించుటకు రిపబ్లిక్ అధ్యక్షుడు అనుమతించిరి

శ్రీ డి పద్మనాభన్ స్థానే శ్రీ టి. యం యస్. మణి పబ్లిక్ వర్క్సు కార్యదర్శిగను, యస్. ఆర్ వెంకటరామన్ ఐ సి యస్ శ్రీ మణిస్థానే ఆరోగ్యశాఖ కార్యదర్శిగ నియమించ బడెదరని తెలియుచున్నది శ్రీ టి యం యస్. మణి 29 తేదీనుండి సెలరోజులు సెలవుమీద వెళ్లుచున్నారు.

దంతవైద్య సంఘం

మదరాసు, ఏప్రిల్ 18 జాన్ సి యస్ రామన్‌సు జాలము సంవత్సరముల పాటు డెంటల్ కౌన్సిల్ కార్యదర్శిగ నియమించిరి

జైళ్ల సంస్కరణ సంఘం

మదరాసు, ఏప్రిల్ 18 జైళ్ల సంస్కరణ సందర్భమున పాత్యుము ఇవ్వదలచినవారు ఏప్రియల్ 28 తేదీలోగ "జైళ్ల సంస్కరణ సంఘం, కార్యదర్శి ఎగ్మూరు"కు వ్రాయవలెనని సంఘ అధ్యక్షుడు శ్రీ కె యస్ కృష్ణస్వామి అయ్యంగార్ వ్రాసిరి.

మదరాసు, ఏప్రిలు 19 ఆంధ్ర మహిళా సభవారి ఉచిత వైద్యాలయ భవన నిర్మాణ నిమిత్తము నేతూరు జమీందారుగారు పదిలక్షల రూపాయలు విరాళము వాగ్దానము చేయుటయేగాక, బోషకుడుగ వుండుటకు కూడ అంగీకరించిరి

ఈ సందర్భములో మహిళా సభవారు ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి సమక్షమున భరతి నాట్య ప్రదర్శనమును ఏర్పాటు చేసిరి కృత్యశిల్పి కుమారి ఉషాదేవి నాట్యమునేమ పరిశ్రమల మంత్రి శ్రీ సి. పెరుమాళ్‌స్వామిరెడ్డి, రెవిన్యూ మంత్రి శ్రీ పి శ్రీరామరెడ్డి శ్రీ బులుసు సాంబమూర్తి డిప్యూటీస్పీకరు శ్రీమతి సి అమ్మన్నరాజా, పిఠాపురం రాజాగారు బర్మా మాజీమంత్రి థాకిన్ టిన్ ప్రదర్శనమును వీక్షించిరి

శ్రీ నేతూర్ జమీందారు ప్రసంగించుచు కులమత ప్రాంత విచక్షణ లేకుండా ఆంధ్ర మహిళా సభవారు మహిళా సేవ చేయుచున్నందున పోషకులుగ వుండుటకు సమ్మతించినామని చెప్పిరి కుమారి ఉషాదేవి నాట్య కళా కౌశల్యమును ప్రశంసించిరి

శ్రీ గోపాలరెడ్డిగారు భూరి విరాళమిచ్చినందుకు జమీందారు గారిని అభినందించిరి

ప్రదర్శనానంతరం కుమారి ఉషాదేవికి నేతూరు జమీందారుగారు ఒక బంగారు పతకమును, ప్రేక్షకుల తరఫున ఒక కంకణము, కరీంభాయ్ కంపెనీవారు ఐస్‌క్రీం పెట్టును బహూకరించిరి

శ్రీమతి ఎ పి కృష్ణారావుగారు, జమీందారు, గోపాలరెడ్డిగార్లకు వందనము అర్పించి మహిళా సంఘము తరఫున ఉషాదేవికి నూరి ఒక బహుమతిని ఒసంగిరి

హిందీసాహిత్య విద్యాలయం

మదరాసు హిందీ సాహిత్య సంఘంవారు హిందీప్రచార సభవారును, అలహాబాదులో హిందీ సాహిత్య సమ్మేళనంవారును జరుపుచున్న పరీక్షలకు కలిపి బోధన తరగతులు ఏర్పాటుచేసిరి వివరములు కోరువారు పి ఎస్ మిశ్ర ఎం ఎ 97, మింటుపీధికి వ్రాయాలి

రాజ్యాంగ చట్టానికి మైసూరు సంస్థానం సవరణలు

బెంగుళూరు, ఏప్రిల్ 18 సంస్థాన ప్రభుత్వంవారు భారతి రాజ్యాంగ చట్టానికి అనేక సవరణలు తయారు చేసి ఇండియా ప్రభుత్వానికి పంపినట్లు న్యాయమంత్రి కె టి భాష్యంగారు ఇవాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు

మొదటి షెడ్యూలులోని రెండవభాగంలో పేర్కొనబడిన (ప్రతిరాష్ట్ర) ప్రభుత్వమూ అధ్యక్షుని యొక్క జనరల్ కంట్రోలులో ఉండి, ఆయన యిచ్చు ఆదేశాలను పాలిస్తూవుండవలసిన, రాజ్యాంగచట్టంలోని 871 నిబంధనపైనగూడా సవరణ ప్రతిపాదింపబడింది

ఈ నిబంధనను మైసూరుకు అన్వయింపజేసే విషయమై సంస్థానశాసనసభా సభ్యులూ, కొందరు మాజీ మంత్రులూ కూడా చాలా గట్టిగా అభిక్షేపణ తెలిపారు ఈ నిబంధన మంచి మైసూరును మివహాయించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరదలచుచుంటూ సంస్థాన ప్రభుత్వానికి విన్నపంకూడా చేశారు.

YOURS For the asking!

మీరు అడిగి నంతనే ఈ అందమైన క్రొత్త కేటలాగు లభించును.

ఇండియాలో వెస్టెండ్ కంపెనీ దెబ్బయి అయిదు ఏండ్లకుపైగా నుండి నాణ్యమైన వాచీలను అమ్ముతున్నది.

మా నూతన 88 వ క్రొత్త కేటలాగులో అనేక రకములు నమ్మకమైన వాచీలు పైంపినులు, గోడగడియారములు పవిత్రముగా చూచబడినవి ప్రతివారి కామతు శ్రద్ధగా ఆలోచింపబడినవి. మంచి వాచీకి మీరు యెంత డబ్బు చెల్లించదలచినా, మీ అభిరుచులకు తగిన మాడలు మీకు లభించును మీకు చింత సంతృప్తి గూడ కలుగును ఏలనగా, ప్రతి వెస్టెండ్ వాచి పరీక్షించబడిన పైంపిను భారతదేశపు పరిస్థితుల కన్నిటికి అనుగుణముగ అచితముగాను నమ్మకముగాను పనిచేయునట్లు శాస్త్రీయముగా తయారు చేయబడినది మంచి అందము, రీసెను ప్రావీణ్యముగల పనితనముకలిగియుండుము.

ఉచితంగా యివ్వబడు

పం కి రు కేటలాగుకు యింపుడు వ్రాయండి

WEST END WATCH CO.

BOMBAY CALCUTTA

ముచ్చటైన మూడవ వారము

విజయవాడ — శేష్ మహల్ టాకీస్‌లో

పర్‌దేశ్

మధుబాల, రహమాన్ మున్నగువారు నటించిన చిత్రం.

త్వరలో కాకినాడ — పాలెస్ టాకీస్‌లో విడుదల కానున్నది.

జనరల్ ఫిలిండిస్ట్రీబ్యూటింగ్ కంపెనీరిలీజ్.

ఏ నిగూఢ రహస్యమూ దీనిని మరుగుపరచలేదు వృద్ధిసూచకరేఖ



ఈ వృద్ధికి ఆధారము ఈ